కవిరాజ్ ఎన్. ఎన్. సేన్‌వారి
సిద్ధమకరధ్వజ
శరీరములోని అశక్తతను అణగద్రొక్కి మెదడుకు, అవయవములకు ఉత్తేజాన్ని కలిగించును.
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కంపెనీ, ప్రైవేట్ లిమిటెడ్.
18/1, & 19, లోయర్ చిత్‌పూర్ రోడ్డు, కలకత్తా - 1.

Regd. No. M. 1118

సంపుటం 46 సంచిక 76

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

బుధవారం 17-6-1959 THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

RESEARCH CHEMICAL LABORATORIES MADRAS-4 BANGALORE-3
ఐరిస్ సిరాలు, ఫౌన్ టన్ కలములకు చాలా మంచివి
రిసర్చ్ కెమికల్ లేబరేటరీస్, మద్రాసు-4. బెంగుళూరు.

నేరనిరోధక చట్టం అమలుకు కేరళ ప్రభుత్వ సంకల్పం

నంబూద్రిపాద్ సూచన: ఇక కాల్పులు జరుగకపోవచ్చని ఆశాభావం

అంకామలి, పుల్లువిల, వేలి సంఘటనల్లో నేరస్థులపై కేసులు నడుస్తాయని హామీ

తిరువనంతపురం, జూన్ 16: కేరళలో ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని (నేరాలు నిరోధించేందుకు ముందుగా అరెస్టులు జరపడానికి తోడ్పడే చట్టం) అవసరమైతే అమలు జరపుతామని ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ నేడు పత్రికా విలేఖరులతో చెప్పారు,

నిన్న మొన్న జరిగిన పోలీసు కాల్పులనుగురించి విచారణ జరిపించేదిలేనని, అయితే ఈ సంఘటనల సందర్భంలో కోర్టులలో కేసులు నడుస్తాయని అన్నారు, ఇకముందు పోలీసు కాల్పులు జరగక పోవచ్చని ఆశిస్తున్నట్లు చెప్పారు,

ప్రభుత్వాన్ని అధికారం వగులుకు పొమ్మంటే, ఏ ప్రభుత్వమూ అంగీకరించదు. అట్లా కాదని, రుపాకులు చూపించి, గెంటితే, అది పిరికిపనియని కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

అంకామలీలో, పుల్లువిలలో, కోచువేలిలో జరిగిన కాల్పులనుగురించి విచారణలు జరిపిస్తారా అని అడిగ్గా, అటువంటిదేమీ జరగదని ఆయన సమాధానం ఇచ్చారు. "ఈ మూడుచోట్ల కాల్పులు జరగడంలో తప్పేమీ లేదనే ప్రభుత్వం భావిస్తోంది. ప్రభుత్వానికి సంబంధించినంతవరకు, విషయాలన్నీ విశదంగానే వున్నాయి. ఇవిగాక వేరే విషయాలు అంటూ వుంటే, వాటిని కోర్టులో చెప్పుకోవచ్చు. ఈ మూడు సంఘటనలను గురించి కేసులు పెడతాము" అన్నారు.

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని ఈ పరిస్థితులలో ప్రయోగిస్తారా అని అడిగ్గా, పరిస్థితి అందాకావస్తే, ప్రయోగించవలసి వస్తుందని శ్రీ నంబూద్రిపాద్ జవాబుఇచ్చారు. "ఎవరైనా, అది లేకుండా ఎట్లా పనిచేస్తారు?" అన్నారు. రెండు మార్గాంతరాలువుంటే దేని వల్ల అట్టే నష్టం జరగదో, దాన్ని అనుసరించడం ఎప్పుడూ మంచిదిఅనికూడా చెప్పారు.

రాష్ట్రంలోపరిస్థితులనుగూర్చిమాట్లాడుతూ, ఇంతవరకు పరిస్థితులు అగుపులో లేవున్నట్లు ఆయన తెలియజేశారు. ఇక పోలీసు కాల్పులుగూడా వుండవని ఆశిస్తున్నాను అని చెప్పారు.

కాల్పులువద్దని పోలీసులకు కొత్త ఆదేశాలేమున్నా పంపించారా అని అడిగ్గా, ముఖ్యమంత్రి ఇట్లా సమాధానం చెప్పారు: "ఇన్నాళ్లు కొత్త సంఘటనలేమీ లేవు. పోలీసులకు కొత్తఆదేశాలూ లేవు."

కాల్పులను గురించి ప్రతిపక్షాలు చెబుతున్న సంగతులను గూడా ప్రభుత్వము పరిశీలన చేస్తుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

ఈ కాల్పులలో మరణించిన వారి కుటుంబాలకు నువ్వార్, చందనతోపు కాల్పులలో ఇచ్చినట్లు పరిహారం

(4 వ పేజీ చూడుడు)

ఇ. ఎస్. ఎల్. సి. పరీక్షకు ఖైదీలు

నెల్లూరు, జూన్ 16: ఈ సంవత్సరం నూర్చి మాసంలో జరిగిన ఇ. ఎస్. ఎల్. సి. పరీక్షలకు జైల్ పాఠశాల నుంచి హాజరైన 14 మంది యావజ్జీవ ఖైదీలలో 11 మంది ఉత్తీర్ణులయ్యారు, వీరందరికీ అన్ని పాఠ్యవిషయాలలో నూటికి 50 మార్కులకుపైగా వచ్చాయి.

రెండుచోట్ల 36 పరుసలు కేరళ పోలీసు కాల్పులు

ఐదుగురు మృతి: సోమవారం జరిగిన సంఘటనల వివరాలు

తిరువనంతపురం, జూన్ 16: తిరువనంతపురంజిల్లాలో నిన్న రెండుచోట్ల కాల్పులు జరిగాయి. ఫలితంగా 5 గురు చనిపోయినారు. ఒకచోట పోలీసులు 20 రౌండ్లు, ఇంకోచోట 16 రౌండ్లు కాల్చారు. క్షతగాత్రు లెంతమందో మాత్రం ఇంకా తెలియరావడంలేదు.

ఇందులో మొదటిచోటు పుల్లువిల, రెండవచోటు కొచువేలి.

పుల్లువిల,తిరువనంతపురానికి 8 మైళ్ళ, దూరంలోవుంది (ఈ కాల్పులు వివరాలు నిన్నటే ప్రకటించాము) రెండోచోట కాల్పులు సాయంత్రం 3-15 గంటలకు జరిగాయి. ఈచోటు తిరువనంతపురం సివార్లలోనే వుంది. కొచువేలి అంటారు. ఇక్కడ కాల్పులలో 3 గురు చనిపోయినారు. 3 గురు క్షతగాత్రులయినట్లు తెలుస్తోంది.

ఈ రెండుచోట్ల కాల్పులు స్కూలు మూతి ఉద్యమం సందర్భంలోనే జరిగాయి.

ప్రభుత్వ ప్రకటన

నిన్న జరిగిన సంఘటనలను గురించి ప్రభుత్వం చేసిన ప్రకటన ఈ విధంగా వుంది: కాంగ్రెస్ మతవాదులు చేసుకున్న ప్రత్యక్షచర్య కార్యక్రమం అంతా అహింసాత్మకంగా జరుగుతుందని, రాజ్యాంగ విహితంగా జరుగుతుందని ఈ ప్రత్యక్ష చర్యను ప్రారంభించిన నాయకులు చెబుతున్నారు. ఈ ఉద్యమం ప్రారంభం అయిన ఈ రెండోజున అంటే జూన్ 15 న రౌడీ చర్యలు, హింసాత్మకమైన చర్యలు చాలా సాగాయి. పుల్లువిలలో పోలీసుపై జన సమూహం దాడిచేయడం, కొచువేలిలో జన సమూహం పోలీసులపై పడటం వీటివల్ల కాల్పులు సాగించవలసిన అవసరం ఏర్పడింది. సెంట్ జోసఫ్స్ హైస్కూలువద్ద రబ్బరు బుసురుబ్బు, జిల్లాలో లక్ష రేటువద్ద పికిటింగు చేస్తూ రాళ్ళు విసరడం, వేటె ఈ ఉద్యమంలోని ప్రధాన సంఘటనలు పుల్లువిలలో వేటె మధ్యాహ్నం పోలీసులు ఆత్మసంరక్షణార్థం కాల్పులు సాగించవలసి వచ్చింది. ఈ గ్రామం తిరువనంతపురం జిల్లాలో వేళుం తికొరాకు పశ్చిమంగా 2 మైళ్ళ దూరంలో వుంది.

పుల్లువిలలో ఒక ముస్లిం ప్రైమరీ స్కూలు హెడ్ మాష్టరు 1! తారీఖు ఈ విషయం తెలియగానే పోలీసుసబ్ ఇన్‌స్పెక్టర్ కు ఒక ఉత్తరం వ్రాసుకున్నారు. తివ పాఠశాలలోకి వస్తున్న పిల్లలను, అధ్యాపకులను ఇతరులు అడ్డుకోయిస్తున్నారని అందులో ఆయన చెప్పుకున్నారు. తివకు రక్షణ కావాలని కోరుకున్నారు.

ఈ ఉత్తరం అందగానే సబ్ ఇన్‌స్పెక్టరు, స్థానిక మేజిస్ట్రేటును,

(4 వ పేజీ చూడుడు)

పార్లమెంటరీ బోర్డుసమావేశం

ఇందిరాగాంధి సూచన

న్యూఢిల్లీ, జూన్ 16: సెబర్, సాదిక్ అలీల నిష్కేదికలు అందిన తరువాత కేరళ పరిస్థితి చర్చించేందుకు అవసరమైతే, పార్లమెంటరీ బోర్డును సమావేశపరుస్తానని కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధి నేడు విలేఖరులతో చెప్పారు.

కేరళలో పరిస్థితి, ప్రత్యక్ష చర్యకు ముందు ఎంతో ఉపద్రవకరంగా ఉండేదో ఇప్పుడు అంత ఉపద్రవకరంగా ఉందని ఆమె చెప్పారు

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ నెహ్రూ కేరళకు వెళ్ళవలసి కాని ఇస్తున్నాడే కాదని, బహుశః పాదిక్ అలీ, దేవ్ బాయ్ ని పేదిక అంతి తర్వాత వెళ్లవచ్చునని ఆమె అన్నారు.

భారతదేశంలో పేదప్రజలు, శిక్షణ, చికిత్సా పరికరాలు తయారుచేసే పరిశ్రమల స్థాపనకు రష్యాతో భారతదేశం ఈమధ్య ఒక ఒప్పందం చేసుకున్నది. ఒప్పందంమీద కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ మనుభాయ్ షా, సోవియెట్ మంత్రివర్గ విదేశీ ఆర్థిక సహాయసంఘాధ్యక్షుడు ఎస్. స్కచ్‌కోవ్‌లు సంతకాలు చేస్తున్నప్పటి దృశ్యం.

రష్యాప్రధాని శ్రీ కృష్చేవ్ నాయకత్వాన సోవియెట్ ప్రభుత్వ ప్రతినిధివర్గం ఆమన్య ఆల్బేనియా రిపబ్లిక్‌లో పర్యటన చేసినప్పటి చిత్రం.

కేరళలో భారత సేనల ప్రవేశం

పోలేరులో 300 ఇండ్లు దగ్ధం

ఒక స్త్రీ దుర్మరణం: రు 2 లక్షల ఆస్తినష్టం

సాంచేటి, జూన్ 16: పోలేరు గ్రామంలో అగ్నిప్రమాదం సంభవించి 300 ఇండ్లు కాలిపోయాయి. ఒక స్త్రీ మంటలలో చిక్కుకుని మరణించింది. ఆస్తినష్టం రు 2 లక్షలు.

రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థనపై ఆస్తిపాస్తుల రక్షణకు ఏర్పాట్లు

త్రివేండ్రం, జూన్ 15: కేరళరాష్ట్రంలో, కేరళీయులు లేని భారత సైనికదళాలు ప్రవేశించినట్లు తెలిసింది. కేరళ ప్రభుత్వం ఆస్తులను, ముఖ్యంగా కేంద్రప్రభుత్వం ఆస్తులను సంరక్షించడానికి సైన్యం అప్పుడే తీసుకోవలసిన చర్యలు తీసుకుంటున్నది.

ఇందునిమిత్తం దక్షిణ మండలం(సదరన్ కమాండ్) అధిపతి కేరళలో పర్యటనగూడా సాగిస్తున్నారు.

ఇప్పుడు ఇందునిమిత్తం సైన్యాన్ని కేరళ ప్రభుత్వమే ఆహ్వానించింది. రాష్ట్రంలో శాంతి భద్రతలకు భంగంవాటిల్లనున్న సమయంలో ఇట్లాసైన్యాన్ని రమ్మని కోరే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంది. ఈ అధికారాన్ని పురస్కరించుకునే కేరళ ప్రభుత్వం ఇప్పుడు సైన్యాన్ని ప్రభుత్వం ఆస్తుల రక్షణకోసం పిలిపించినట్లు తెలుస్తున్నది.

జినీవా చర్చలు విఫలమైతే అమెరికాతో నేరుగారాయబారాలు

—రష్యా ఆలోచన

జినీవా, జూన్ 15: ప్రస్తుత జినీవా సమావేశం నిర్దుష్టమైన ఫలితాలను వేటినీ సాధించకుండా ఆఖరైతే, అమెరికాతో ప్రత్యక్ష రాయబారాలోలకు దిగే అవకాశాన్నిగురించి రష్యా వారు ఆలోచిస్తున్నట్లు యిక్కడి కమ్యూనిస్టు వర్గాలవారు నేడు వెల్లడించారు.

సోవియట్ ఉపప్రధాని శ్రీ ఫ్రోలోకోవ్ త్వరలో యీ నెలాఖరున అమెరికా పోతున్నారు. అట్లాగే అమెరికా ఉపాధ్యక్షుడు శ్రీ రిచర్డ్ నిక్సన్ జూలై 24 వ తేదీన రష్యా దర్శించనున్నారు. ఈ ఉభయదేశాల నాయకులు ఆయా దేశాలు వెళ్లినప్పుడు, బెర్లిన్, జర్మనీలను గురించి చర్చలు జరిపే అవకాశం లభిస్తుందని యీ వర్గాల భావం.

క్రిందటివారం, విదేశాంగ మంత్రుల సమావేశంలో వచ్చిన విషమపరిణామం దృష్ట్యా యీ నాయకుల పర్యటనలకు యింకా ఎక్కువ ప్రాధాన్యం యిస్తున్నారు.

ఈ చర్చలను యింకా కొంతకాలం పాటు కొనసాగించటానికి. సోవియట్ విదేశాంగమంత్రి శ్రీ ఆండ్రీగ్రోమికో యింకా సుముఖంగానే ఉన్నారనీ, అయితే అధ్యాయక సమావేశం జరగటానికి వాందిగా వీటిని యింతటితో నిలిపివేయటానికి గూడా వీరు సమ్మతిస్తారనీ యీ కమ్యూనిస్టు వర్గాలు చెపుతున్నారు.

శ్రీ మాక్మిలన్ నేటి అపరాహ్నం కాబినెట్‌లో ఆస్ట్రేలియాప్రధాని శ్రీ ఆర్. జి. మెంజీస్‌కు వింగుచేశారు. రేపు ఉదయం జరిగే బ్రిటిష్ మంత్రివర్గ సమావేశానికి శ్రీ మెంజీస్‌ను కూడా ఆహ్వానించినట్లు తెలుస్తున్నది.

జినీవాచర్చలుగురించి శ్రీ లాయిడ్ రేపు మంత్రివర్గానికి నివేదిస్తారు. తరువాతి జినీవాకు తిరిగి వెళ్ళుతారు.

లాయిడ్, మాక్మిలన్‌ల సమాలోచనలు

లండన్, జూన్ 14. జినీవాలో సాగుతున్న ప్రాక్పశ్చిమ అగ్రరాజ్యచతుష్టయ విదేశాంగ మంత్రులసమావేశంలో ఇకముందు జరిపవలసినవిషయాలు గురించి బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ ఈవేళ తిరిగి విదేశాంగ మంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్‌తో సమాలోచనలు జరిపారు. వారు గత రాత్రి కూడా సంభాషణలు జరిపారు. జినీవా సమావేశం మే 11 వ ప్రారంభమైన తరువాతి ఉభయులకలుసుకొనడం ఇదే మొదటిసారి.

వరంగల్ ఇంజనీరింగ్ కళాశాలలో తెలంగాణాకు సగంసీట్లు

ప్రాంతీయసంఘం సూచన

హైదరాబాదు, జూన్ 16: వరంగల్లులోని కేంద్ర ఇంజనీరింగ్ కళాశాలలోని స్థానాలలో సగం తెలంగాణాప్రాంత విద్యార్థులకు ప్రత్యేకించాలని ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయసంఘం సూచించింది.

తెలంగాణా ప్రాంతంలో ఇంజనీరింగ్ విద్యకుగాను పరిశీలిస్తున్న ప్రాంతీయ సంఘంవారు తెలంగాణా విద్యార్థులకు ప్రవేశ సౌకర్యాలు ఎక్కువచేసే ఉద్దేశ్యంతో వరంగల్లులో కళాశాల ఏర్పాటును కోరి వున్నారనీ, రాష్ట్రానికి కేటాయించిన సగం సీటులను తెలంగాణాకు ప్రత్యేకించాలని చెప్పారు. ఆంధ్రప్రాంతం విద్యార్థులకు దక్షిణాది రాష్ట్రాలకు కేటాయించిన స్థానాలనుండి 25% స్థానాలను సంపాదించుటకు కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. ఒకవేళ ఇతర కోటానుండి ఆంధ్రప్రాంతం విద్యార్థులకు అవకాశం లభించనియెడల రాష్ట్రానికి కేటాయించిన50%లో 25% కు మించని స్థానాలు, లేదా మొత్తం స్థానాల్లో 12½% ఆంధ్ర ప్రాంతానికి కేటాయించాలని చెప్పారు.

ప్రాంతీయ సంఘం మే 29 తేదీన జూన్ 8 నుండి 12 వరకు శ్రీ కె. అచ్యుతరెడ్డి అధ్యక్షతన సమావేశమై వాటిని తీర్మానాలు చేశారు.

స్థానిక ప్రముఖుల అభ్యర్థన

హైదరాబాదు, జూన్ 15: వరంగల్లు ఇంజనీరింగ్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు కేటాయించిన 250 స్థానాల్లోనూ సగం తెలంగాణా ప్రాంతం విద్యార్థులకు ప్రత్యేకించాలని కోరుతూ శ్రీ ఇ. మధుసూధనరావు, వరంగల్లు ఇంజనీరింగ్ కళాశాల సంస్థాపన సంఘం కార్యదర్శి శ్రీ పి. శ్రీనివాసరావు విద్యార్థుల జాతీయ యూనియన్ కార్యదర్శి డాక్టరు ఎ. గోపాలకృష్ణ, కళాశాల సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ పి. సుధాకర రెడ్డి ఒక పత్రికా ప్రకటనచేశారు.

కేంద్రప్రభుత్వం దేశంలో ఏర్పాటు చేస్తున్న తొమ్మిదికళాశాలల్లో ఈవరంగల్లు రీజియనల్ ఇంజనీరింగ్ కళాశాల కూడా ఒకటి. ఈ పథకంక్రింద కళాశాల వుంటున్న రాష్ట్రానికి 50% కళాశాల వుంటున్న ప్రాంతానికి 30% (ఈ సందర్భంలో దక్షిణప్రాంతం ఇందులో ఆంధ్రకూడా చేరుతుంది) మిగిలిన 20% మిగిలిన ప్రాంతాలకు ప్రత్యేకించారు.

తిరుపతిలోని కొత్త కళాశాలతో సహా ఆంధ్ర ప్రాంతంలో నాలుగు ఇంజనీరింగ్ కళాశాలలు వున్నాయి. తెలంగాణా ప్రాంతానికి హైదరాబాదులో ఒకే ఒక కళాశాల వుంది. అందువలన వరంగల్లు కళాశాల ఈ ప్రాంతం విద్యార్థులకు ప్రయోజనకరంగా వుండాలని ప్రకటనలోని కోరారు.

భారత రాష్ట్రపతికి వేలాది సింహళ ప్రజల స్వాగతం

6 రోజుల పర్యటనకు రాజేంద్రబాబు రాక

కొలంబో, జూన్ 16: రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ నేడిక్కడికి చేరుకున్నారు జోరున వానకురుస్తున్నా విమానాశ్రయంలో వేలాది ప్రజలు స్వాగతం ఇచ్చారు. వీరీ దేశంలో ఆరురోజు లుంటారు.

రాష్ట్రపతి బృందం ప్రయాణం చేస్తున్న ప్రత్యేక విమానం, సరిగా అనుకున్న వేళకు 11-30 కు క్రిందికి దిగటంతో నే శ్రీ లంక సైన్యం 21 పార్లు తుపాకులు కాల్చి సైనిక వందనం చేశారు. కొంస్య మేళగాళ్లు కమ్మని గీతాలను గానం చేశారు.

ఒక చెంప జోరున వర్షం కురుస్తున్నప్పటికీ వేలాది ప్రజలు విమానాశ్రయానికి వచ్చి రాష్ట్రపతికి స్వాగతం చెప్పారు. తెల్లని గుర్రాలతో రాష్ట్రపతి ఆనందంగా కనిపించారు.

శ్రీ లంక ఆరోగ్య మంత్రి శ్రీ వి. పి. జయసూరియ, విద్యాశాఖ మంత్రి శ్రీ డబ్లి యు. దహనాయకేలు రాష్ట్రపతికి ఎదురువెళ్ళి తోడితెచ్చారు. గవర్నర్ జనరల్ సర్ ఆలివర్ గుణతిలకే ప్రధానమంత్రి శ్రీ సాలమన్ బండారనాయకేలు, గాంగ్ వేద్ధ డాక్టర్ రాజేంద్రప్రసాద్‌కు కలుసుకొని అభివాదం చేశారు.

శ్రీ లంక ప్రజలకు భారతీయులవద్దనుంచి భారత ప్రభుత్వంనుంచి శుభాకాంక్షలను, గాఢ ప్రేమభావాన్నీ తీసుకొనివచ్చాను. అని విమానాశ్రయం వద్ద ముక్తసరిగా మాట్లాడుతూ రాష్ట్రపతి అన్నారు.

ఈ భావాలు యీ ఉభయదేశాల ప్రాచీన చరిత్రలో హత్తుకొనిపోయాయని, యీశతాబ్దంలో మన అనుభవాలు,సమస్యలు,ఆశయాలలో వ్యత్యాసం లేనందువల్ల అని యిప్పుడు.యింకా పటిష్టమైనాయనీ డాక్టర్ రాజేంద్రప్రసాద్ తెలియజేశారు.

విదేశీ జానపత్వం నుంచి ఇటీవలనే విముక్తిపొందిన మన ఉభయ దేశాలు మనప్రజల జీవన ప్రమాణాలను హెచ్చించి, మానవ్య మానవుని జీవితాన్ని సుఖప్రదంచేసే ఉద్దేశ్యంతో ఆర్థిక పునర్నిర్మాణానికి పూనికతో కృషి చేస్తున్నాయి. ఇది చాలా బ్రహ్మాండమైనపని. అందరూ కష్టపడి చెస్తేగాని సాధ్యమయ్యేది కాదు. మన రాజకీయ స్వాతంత్ర్యాన్ని ఆర్థికంగా పరిపుష్టం చేయటంలో అనతికాలంలో కేవలము విజయులంకాగలమని నా విశ్వాసం, అని రాష్ట్రపతి అన్నారు.

భారత్‌కు సాంకేతిక ఆర్థిక సహాయాలు

రష్యా, జెక్, జపాన్‌ల నుండి వచ్చే సహాచన

న్యూఢిల్లీ, జూన్ 15: కేంద్ర పారిశ్రామికశాఖమంత్రి శ్రీ మనుభాయ్ షా యీమధ్య జరిపిన సంప్రదింపుల ఫలితంగా రష్యా, జెకోస్లావేకియా, జపాన్ దేశాలు భారతదేశానికి అధికంగా ఆర్థిక సాంకేతిక సహాయాలు చేయవచ్చునేని తెలుస్తోంది.

ఈ దేశాలలో సుమారు నెలరోజుల పాటు పర్యటించి, శ్రీ షా ఇక్కడికు నిన్నరాత్రి చేరారు. ఈ చర్చల ఫలితంగా రష్యా, జెకోస్లావేకియా,జపాన్ దేశాల సాంకేతిక సహకారంతో భారతదేశంలో ప్రధానపరిశ్రమలకు సంబంధించిన అనేక పథకాలను అమలు చేయగలరని అధికారవర్గాల ద్వారా తెలుస్తోంది.

అడవాళ్ల తగవులో మగవారి జోక్యం

ఒకరి హత్య: ముగ్గురి అరెస్టు

ముంగండ, జూన్ 15. కొత్తపేట తాలూకా వలివల గ్రామంలో 10 వ తేదీన రాత్రి ఒకహత్య జరిగింది.

హత్యకు ముందుగా స్త్రీలు కోడి పుంజులగూర్చి తగవులాడుకున్నారు. ఇందులో మగవారు జోక్యం చేసుకోవటంతో ఉద్రేకాలు పెరిగి కొట్లాటగా మారింది. 50 ఏండ్ల వయసుగల దుగ్గిరాల బలరామయ్య తన బల్లెములతో ఖైదార్లతో పొడిచి చంపారు.

ఈ హత్యకు కొన్ని పాతకక్షలు కూడా కారణమని తెలిసింది. పోలీసులు ఈ సందర్భంలో ముగ్గురిని అరెస్టుచేసి వారివద్ద అయుధాలు వశపర్చుకున్నారు. మరో ఇద్దరికోసం గాలిస్తున్నారు. (స్వ. వి.)

నూనె వాహక నౌకలు

మూడింటిని కొనాలని భారత ప్రభుత్వ ఆలోచన

న్యూఢిల్లీ, జూన్ 15: భారత ప్రభుత్వం, మూడు నూనె వాహక నౌకలను కొనాలని ఆలోచిస్తున్నట్లు తెలియవచ్చింది ఒక్కొక్క నౌక 30 వేల టన్నులు వుంటుంది

విదేశాలనుంచి ముడి నూనెలను దిగుమతి చేసుకోటానికి వీటిని వినియోగిస్తారు ఎముద్రాల మీద ప్రయాణం చేసే నూనె వాహక నౌకలు భారతదేశానికి లేవు కోస్తాలో తిరిగే నౌకలు రెండుమాత్రం ఉన్నాయి.

దీర్ఘకాలానికి ఋణాలు తీర్చే ఒప్పందంమీద యీ నూనె వాహక నౌకలను పట్టాయి చేస్తామని, కొన్ని మిత్రదేశాలు, భారత ప్రభుత్వానికి సూచించినట్లు తెలుస్తున్నది.

పారిశ్రామికులకు వ్యవసాయదారులకు శుభవార్త!
చిన్న తరహా పంచదార పరిశ్రమలను
తక్కువ పెట్టుబడితో స్థాపించి, అధిక లాభములను పొందండి!!
C. I. పెపులు, కెండ్స్, క్రాసులు, సెంట్రిఫ్యూగల్ పంపులు, (12×10; 10×8; 8×6), రైసుమిల్లులకు కావలసిన పచ్చిబియ్యం పాలిషింగ్ కోన్లు, షెల్లర్లు, పెపరేటర్లు మొదలగునవి కావలసిన సైజులలో తయారుచేసి సప్లయి చేయబడును.
వివరములకు:
చేడే అప్పారావు ఇంజనీరింగ్ వర్క్స్
పోస్టుబాక్సు నెం. 8. ... కాకినాడ.
SWASTIK

ఆంధ్రజాతీయ కళాశాల
ఇండస్ట్రియల్ స్కూలు.
(ఆంధ్ర ప్రభుత్వముచే రికగ్నైజు చేయబడినది)

దేశం పారిశ్రామికాభివృద్ధికి నిపుణులయిన కార్మికులు కావలెను. మా స్కూలునందు 2 సం॥ల సర్టిఫికెట్ కోర్సులు-టర్నింగు, ఫిటింగు, మెషీనింగు నేర్పబడును. ఈ తీగులయిన విద్యార్థులు మంచిఉద్యోగములలో నున్నారు. ప్రాస్పెక్టస్, దరఖాస్తు ఫారములకు 50 న. పై. తపాలబిళ్ళలు పంపండి.

ఆర్. డి. ఎల్. నరసింహమూర్తి.
కరస్పాండెంటు.

హోం (సర్కారు దాయాలు) శాఖ 13-5-59 తేదీ, 1122 వ సంఖ్య జి.టి.ఎం. ఎస్. కు అనుబంధం.

ప్రకటన

1951 వ సం. పు మద్రాసు హౌస్, ఆర్, అండ్ సి. ఇ. చట్టం 1951 మద్రాసు చట్టం XIX యొక్క 3 వ విభాగంలోని 1 వ ఉపవిభాగం సంక్రమింప జేస్తున్న అధికారాలను పురస్కరించుకొని పదవ చట్ట నిబంధన లన్నింటిని, దానిక్రింద చేయబడు నియమాలను కృష్ణాజిల్లా, గుడివాడ తాలూకాలోని తేనూరిల్లి ధర్మసత్రం" అనబడే ధర్మసంస్థకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇందుమూలంగా వర్తింపజేస్తున్నది.

సూపరింటెండెంట్.

టెండరు నోటీసు

తణుకు తాలూకా, కొమరగిరి పంచాయితీ ఏరియాలో యీ దిగువపనులు చేయుటకు 20-6-59 సా॥ 4 లోగా ఈ దిగువ సంతకము చేసిన వారిచేగాని వారి వల్ల అధికారముపొందిన మరియొకరిచేగాని సీలు వేయబడిన టెండర్లు తీసుకొనబడును. టెండరుదార్లు యీ పనులు మదింపరించిన డిపాజిట్లు చెల్లించి రశీదు టెండర్లతో జతపర్చవలెను. ఇతర వివరములు పంచాయితీ ఆఫీసు వేళలయందు తెలుసుకొనవచ్చును.

1. తాణాలవీధి రిపేరు ఎస్టిమేటు రు.1150 డిపాజిట్టు 25. 2. కొప్పులవీధి రిపేరు ఎస్టిమేటు రు. 1150. డిపాజిట్టు 25. 4. గారపాటివారివీధి రిపేరు ఎస్టిమేటు రు. 1150. డిపాజిట్టు 25.

అనపర్తి సత్యనారాయణమూర్తి
ప్రెసిడెంటు.

కావలెను

మద్రాసు నగరంలో పాలాలకు, కళాశాలకు సమీపమునందు వుంటూ, చాలాయేండ్లుగా పనిచేస్తున్న పుస్తకముల పాపునకు రు 5000 లేక అంతకు పైన పెట్టుబడి పెట్టగల భాగస్తులు కావలెను. బాక్సు నెం. 1776 C/o ఆంధ్రపత్రిక, మద్రాసు-1. వ్రాయగోరదగినది.

కావలెను

రాయలసీమలో ట్రాన్సలింగు అనుభవంగల ఒక కౌన్ వాసరు, తెలుగుప్రచురణకు చందాలు కౌన్ వాస్ చేయుటకు కావలెను దరఖాస్తుదారుకు ఆఫీసు పనియందు కూడా అనుభవము ఉండవలెను వెంటనే బాక్సు నెం. 330 C/o ఆంధ్రపత్రిక మద్రాసు-1కు దరఖాస్తుచేయండి.

అమ్మకమునకు

విజయవాడ సమీపములో విజయవాడ-హైదరాబాదు ట్రంకురోడు మీద ఒక్కొక్కటి ఆయిరు ఎకరముల భూమి మధ్యనవుండే 30' × 190' కొలతలుగల రెండు స్థలములు విక్రయింపబడును. వీని పై ప్రస్తుతం పాలకు రు 5000 అడ్వాన్సు ఇంది. ఇవి యే పరిశ్రమకైనా అనుకూలమైనవి. వివరాలకు: పి.టి. నెం. 1765, C/o ఆంధ్రపత్రిక, మద్రాసు-1 కు వ్రాయగోరదగినది.

టెండరు నోటీసు

సౌత్ ఆర్కాట్ డిస్ట్రిక్టు కో-ఆపరేటివ్ మోటారు ట్రాన్స్పోర్టు సొసైటి ఫారీ ఎక్స్-సర్వీస్ మెన్ లిమిటెడ్ కడలూరు అమ్మకమునకు నాల్గు బస్సులు, V. ౧. ఫోర్డ్ పెట్రోల్ 1942 మాడల్ బస్సులు- అవి ప్రస్తుతి మున్న స్థితిలోనే విక్రయింపబడును. కొనదలచినవారు క్రింది సంతకందారుకు సీలు వేసిన టెండర్లను 25-6-59 తేది సా॥ 5 గంటల లోగా చేరేట్లు పంపవలెను. టెండరు కవరుపై "టెండర్లు" అని వ్రాస్తూ, ఎర్నెస్టు సొమ్ము క్రిందబస్సు 1 కి॥కి రు 500 వంతున చెల్లించవలెను. ఈ సొమ్ము తిరుగు యివ్వబడును. మరియు ఉపయోగించిన ఫోర్డు పార్టులు 1 కిట్ రైటరు, యితర సామగ్రియు విక్రయింపబడును. వివరములకు వ్రాయగోరదగినది. పరాకు రు 3000 తక్కువ పెట్టిన టెండర్లు గమనింపబడవు.

ఆర్. రామచంద్రన్ సెక్రటరీ కడలూరు.

మీరు చేయించిన వైద్యము కాదిది ఉత్తమ సిద్ధౌషధ చికిత్స.

మేహము, ఉబ్బసము, కడుపునొప్పులకు ఆస్పత్రి.

పాత ఉబ్బసము, దగ్గు, దమ; కడుపులో పుండ్లంతో సహా నొప్పుల, పరిణామ శూల, 4 వారములలో; మధుమేహ, అతిమూత్ర, జీర్ణ, సుఖ, మేహ వ్యాధుల, వాట సర్వవికారముల, అతిసుఖవుగ, తిప్పక నయమొనర్చబడును. డా॥ పి. భీమారావును సంప్రదించండి. ప్రతినెల 1 నుండి 14 వరకు హెడ్. పి. 4-5-55 మహత్తర గంజాయనుక - కోటి - హైదరాబాదు. 15 నుండి 30 తేదీ వరకు బ్రాంచి: ఉడిపి శ్రీకృష్ణభవన్, నేదనూరు, గుంటూరు.

ప్రభుత్వ కేంద్ర నేత శిక్షణా సంస్థ
వారణాసి.

1959 జూలై 1 వ తేదీనుండి కొత్త తరగతుల ప్రారంభం

కాశీపట్టనున్న ప్రభుత్వ కేంద్ర నేత శిక్షణాసంస్థ అంచులపై బొమ్మలు బనారసీ నేతపని చేతి, మరమగ్గాలమీద అన్నితరాల నేత పనిలోనూ శిక్షణనిస్తుంది. వస్త్రాలకు క్రొత్తి కొత్త డిజైనులు, మరమగ్గాల యంత్రపు పని, రంగులువేయడం, చలువచేయడం, నేతితో నూలు వడకడం మొదలైన విషయాలలో కూడా శిక్షణ ఇవ్వబడుతుంది.

మూడేళ్లో నీనియర్ కోర్సు ముగించి కృతార్థులైనవారికి వీవింగ్ టెక్నాలజీలో డిప్లమా (D. W. T.) ఇవ్వబడుతుంది. ఈ వృత్తిశిక్షణ రెండు తరగతులుగా విభజింపబడినది. రెండింటిలోనూ సర్టిఫికేట్లు ఇవ్వబడుతాయి. ఈ సంస్థలో శిక్షణనిమిత్తం చేరగోరేవారు శిక్షణ, స్టయిఫండు, స్కాలర్ షిప్‌లు మొదలైన వివరాలకు ఈ క్రింది వారికి వ్రాయవచ్చును:

రీ పెర్సి ఆఫీసరు
గవర్నమెంటు సెంట్రల్ వీవింగ్ ఇన్‌స్టిట్యూట్, వారణాసి.

DA-59-96

చీరాల మున్సిపాలీ టెండరు నోటీసు

ఈ దిగువ నుదహరించిన పనికి సీలు టెండర్లు రిజిస్టరు కంట్రాక్టర్లవద్ద నుండి ది. 23-6-1959 సాయంత్రము 4-30 గంటలవరకు శ్రీ కమీషనరు అండ్ స్పెషల్ ఆఫీసరుగారిచే తీసుకొనబడి ఆ రోజే సాయంత్రము 4-35 గంటలకు తెరవబడును. డిపాజిటులేని టెండర్లు ఆమోదింపబడవు. పని వివరములు ఆఫీసు పనిచేయు కాలములో పైకము చెల్లించి పొందవచ్చును.

నెం.	పనిపేరు.	ఎస్టిమేటు మొత్తం.	టెండరుఫారము ఖరీదు	టెండరు డిపాజిటు
1.	చీరాల ఆయుర్వేదిక్ డిస్పెన్సరికి కిటికీలు కట్టుట	రు. 10700/-	5 08	535/-

చీరాల మున్సిపాలీ,
చీరాల.

(సం.) సత్యనారాయణ
కమీషనరు అండ్ స్పెషల్ ఆఫీసరు.

దక్షిణ రైల్వే
శీఘ్ర రవాణా సర్వీసు

15-6-59 తేదీనుండి నిర్ణీత కాలములో, వాగను బగువులలోను, చిన్న బరువులలోను బుక్కు చేయబడు సరుకులను నిర్ణీత కాలమునకు డెలివరీ యిచ్చుటకు ప్రత్యేక గ్యారంటీ స్కీము యొక్క సర్వీసు నందు ప్రవేశపెట్టబడును. ఈ సర్వీసు యే స్టేషనుకు లభించునదియు, నిర్ణీత కాలము, సరుకులు బుక్కింగు చేయుటకు యేర్పాటు చేసిన దినములు, యీ క్రింది వివరింపబడ యున్నవి.

స్టేషనునుండి	స్టేషనువరకు	నిర్ణీత కాలము దినములసంఖ్య	బుకింగుకు నియమించిన దినములు
ఎల్లూరు	వాడిపురం	6	మంగళ, శుక్రవారము
వాడిపురం	ఎల్లూరు	5	బుధ, శనివారములు
ఎల్లూరు	పాల్వంచరోడ్	8	మంగళ, శనివారములు
పాల్వంచరోడ్	ఎల్లూరు	3	సోమ & గురువారము.

ఈ శీఘ్ర రవాణా సర్వీసులో, ప్రతిపక్షి రూపాయి వారికి అదనముగా 3 పైసలు చొప్పున వార్జు వసూలుచేయబడును. కేవలం ఈ స్కీము క్రింద బుక్కు కాబడు ప్రతి ఎక్స్‌ప్రెస్ పార్సలు యందు అదనపార్జీ రు 0-30 న॥ పైసలు.

వి. కోరినచో ఇలాగ వివరములు ఆయా స్టేషనులనుండి లేక జనరల్ మేనేజరు (కమర్షియల్), సికింద్రాబాద్, మద్రాసు-3 వారినుండి పొందవచ్చును.

మద్రాసు 3
12-6-59.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.

ఆంధ్ర ప్రీ-ప్రొఫెషనల్ పరీక్ష ఫలితాలు

నాగ్పూరు, జూన్ 14: ఆంధ్ర విశ్వవిద్యాలయం నిర్వహించిన ప్రీ-ప్రొఫెషనల్ పరీక్షలలో జయభేరి మ్రోగించిన క్రమసంఖ్యలు గల అభ్యర్థుల వివరాలు.

ఇ. నిర్మాణ అండ్ టెక్నాలజీ

ప్ర. శ్రే.: 10 14 17 20 28 31 32 33 36 48 50 53 54 55 56 61 62 64 66 68 70 75 84 85 87 92 96 97 100 101 107 108 112 114 115 118 120 123 127 129 130 142 143 146 154 156 157 158 164 171 172 173 181 186 208 209 210 213 224 232 233 234 238 239 258 261 275 278 287.

ద్వి. శ్రే.: 1 3 5 6 7 8 13 15 19 25 26 35 39 41 42 46 47 52 58 59 64 67 73 76 77 78 79 86 91 93 94 98 99 102 105 110 111 115 131 138 150 152 159 166 177 179 182 187 188 191 198 201 203 204 206 212 214 218 228 229 231 233 241 242 243 244 245 249 254 258 267 272 282 290.

తృతీయశ్రేణి: 2 12 24 38 51 69 132 134 153 155 180 199 200 202 207 227 230 236 246 251 270 273 280.

ఇంగ్లీషులో ఉత్తీర్ణులు:

11 16 18 21 23 27 29 30 37 40 43 45 49 57 65 74 80 88 89 90 95 103 104 106 109 113 117 121 124 126 128 133 137 140 141 149 151 161 163 167 168 169 170 174 175 176 178 184 185 189 190 193 194 195 197 205 211 215 217 220 221 222 223 225 237 240 248 250 255 257 259 262 263 265 266 268 269 271 274 277 284 286 290 291 292 293.

గణితంలో ఉత్తీర్ణులు:

11 18 21 22 23 27 28 30 37 40 43 45 49 57 71 80 81 88 89 90 95 103 104 106 109 113 117 119 121 124 125 126 128 133 136 137 139 140 141 144 145 147 148 149 161 163 168 169 174 175 184 185 189 190 192 193 194 195 197 205 211 215 220 221 222 223 225 237 240 248 250 255 257 259 260 262 265 266 268 269 277 283 290 292 294.

ఫిజిక్స్‌లో

21 22 23 40 43 45 57 65 71 74 81 90 103 104 106 109 117 119 121 124 125 126 128 133 136 139 140 141 144 145 147 148 149 151 161 163 168 169 170 174 175 176 184 185 189 190 192 193 194 195 197 205 215 217 220 221 222 223 225 237 248 250 251 257 259 260 262 263 265 266 268 269 271 274 277 283 284 286 290 291 293 294.

కెమిస్ట్రీతో:

21 23 57 65 71 74 81 89 95 104 106 113 117 119 124 136 137 141 147 148 163 170 174 175 176 178 184 185 190 193 211 217 220 221 222 225 240 250 255 257 262 265 268 274 283 284 286 290 291 292 293 294.

వర్క్‌షాప్:

11 16 18 21 22 23 27 29 30 37 40 43 45 49 57 65 71 74 80 81 88 89 90 95 103 104 106 109 113 117 119 121 124 125 126 128 133 136 137 139 140 141 144 145 147 148 149 161 163 168 169 174 175 184 185 189 190 192 193 194 195 197 205 211 215 220 221 222 223 225 237 240 248 250 255 257 259 260 262 265 268 269 277 283 290 292 294.

ఫిజిక్స్‌లో

21 22 23 40 43 45 57 65 71 74 81 90 103 104 106 109 117 119 121 124 125 126 128 133 136 139 140 141 144 145 147 148 149 151 161 163 168 169 170 174 175 176 184 185 189 190 192 193 194 195 197 205 215 217 220 221 222 223 225 237 248 250 251 257 259 260 262 263 265 266 268 269 271 274 277 283 284 286 290 291 293 294.

కెమిస్ట్రీతో:

21 23 57 65 71 74 81 89 95 104 106 113 117 119 124 136 137 141 147 148 163 170 174 175 176 178 184 185 190 193 211 217 220 221 222 225 240 250 255 257 262 265 268 274 283 284 286 290 291 292 293 294.

డ్రాయింగు:

11 16 22 27 29 30 37 40 43 45 49 65 71 74 80 81 88 89 90 103 109 118 119 121 122 124 125 126 128 133 136 137 139 140 141 145 147 148 149 151 161 163 167 168 169 170 174 175 176 178 184 185 189 190 192 193 194 195 197 205 211 215 217 221 223 225 237 250 255 257 259 260 262 263 269 271 274 277 283 284 286 291 292 293 294.

నెం. 60 82 216 276 ఫలితాలు తరువాతి ప్రకటిస్తారు.

వెటర్నరీ, ఫార్మసీ అండ్ అగ్రికల్చర్

ప్రథమశ్రేణి: 296 304 314 325 338 346 387 413 414.

ద్వితీయశ్రేణి. 297 298 300 303 306 309 310 312 315 316 318 టు 320 323 326 328 329 333 335 337 340 342 344 345 348 టు 350 352 354 357 360 362 368 373 టు 376 385 386 389 391 టు 394 398 400 402 403 409 420 423 428 430 443 445 446 451 456 టు 458 460 470 472 476 479 481 482 491 494 496 501 టు 504 508 511 513 514 520.

తృతీయశ్రేణి: 299 311 317 327 366 367 381 టు 383 390 408 415 టు 419 424 426 427 431 434 439 444 449 450 452 453 455 460 462 465 467 469 471 473 477 478 480 483 484 486 టు 489 493 497 టు 500 505 506509 512 521 టు 524 526 571.

ఇంగ్లీషు

301 307 308 313 321 336 339 341 347 351 353 354 355 359 361 369 370 378 395 401 404 421 425 429 435 442 447 474 485 507 510 517 525 539 540 565 566 569 575 577.

ఫిజిక్స్

302 307 308 313 321 322 324 331 332 335 339 341 347 351 353 354 355 356 359 361 363 365 369 371 372 378 379 384 388 395 396 397 399 435 441 442 466 474 485 525 527 528 531 536 538 539 540 542 543 548 550 554 556 557 562 563 564 565 566 567 568 569 570 573 574 575 576 577.

కెమిస్ట్రీ

301 302 307 308 313 321 322 324 331 332 334 336 339 341 347 351 353 354 355 358 359 361 363 364 365 369 370 371 372 378 379 384 388 395 396 397 399 401 404 421 425 429 435 441 442 466 485 507 510 517 525 527 528 531 536 538 539 540 542 543 548 550 554 556 557 562 563 564 565 566 567 568 569 570 573 574 575 576 577.

బాటవి

301 302 307 313 321 322 324 331 332 336 339 347 351 353 354 355 359 361 363 364 365 370 371 372 378 379 384 388 395 396 397 399 401 404 421 425 429 441 442 447 466 474 507 510 517 528 536 538 539 540 542 543 548 550 554 556 557 562 563 564 566 567 568 569 570 573 577.

జువాలజీ

301 324 331 332 334 364 365 371 372 379 384 388 399 401 404 421 425 429 435 441 447 474 485 507 510 517 525 527 528 531 538 548 553 573 574 576.

నెం. 330 343 377 407 422 440 464 468 495 515 537 555 ఫలితాలు తరువాతి ప్రకటిస్తాము.

నెం. 411 438 ఫలితాలు నిలిపి వుంచారు.

ఓ ఫార్మసీ (డిగ్రీ)

(పార్టు 1-క్రొత్తనిబంధనలు)

బాటనీ: 754 మాత్రమే.

జువాలజీ: 752 753 754.

రేపల్లెలో "శారదా పరిషత్" ఏర్పాటు

కవుల, రచయితల సాహిత్య గోష్ఠి

రేపల్లె, జూన్ 12: తాలూకాలోని విద్వత్కవి రచయితలు 1-వ తేదీన శ్రీ దాసరి సరిపూర్ణయ్య అధ్యక్షతన సమావేశమై శారదా పరిషత్తు అనే ఒక సాహితీసంస్థను ఏర్పాటుచేశారు. అధ్యక్షులు: శ్రీ బోడేపూడి వెంకట్రావు, కార్యదర్శి: శ్రీ తుమ్మల వెంకటరత్నం, సహాయ కార్యదర్శి: శ్రీ ఎక్కంటి వెంకట్రామయ్య.

పరిషత్తు ప్రథమ సమావేశం నెయ్యన శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తి అధ్యక్షతన జరిగింది. శ్రీ వెంకటరత్నం స్వాగతమిస్తూ సంస్కృతాంధ్ర హిందీ సాహిత్యాలు సమీక్షించారు. కవిత్వమును, వివిధ తరహా రచనలను ప్రోత్సహించటం పరిషత్ లక్ష్యమన్నారు. శ్రీ నిమ్మగడ్డ రామకోటీశ్వరశాస్త్రి "కావ్య ప్రయోజనం" గురించి ఉపన్యసించారు. శ్రీ కన్నెకంటి రాఘవయ్య 'కబీరు ధార్మిక దృష్టి' గురించి మాట్లాడారు. శ్రీ ఎక్కంటి వెంకట్రామయ్య శ్రీయార్లగడ్డ వెంకటసుబ్బారావు, తెనుగనలు గానం చేశారు.

అధ్యక్షులు పద్యనిస్తూ తిరుపతి కవుల అవతరణం సారస్వత అభివృద్ధి కుంటు పడినట్లు కన్పిస్తోందన్నారు. ప్రాచీన సంస్కృతాంధ్ర ప్రముఖ కవుల రచనలపై వ్యాసాలు ప్రకటించాలని సూచించారు. కావ్య ప్రయోజనం ఫలానా అని నిర్ణయించ లేమన్నారు. వివిధ కవులు వివిధ లక్ష్యాలతో రచనలు సాగిస్తారని వాటిని లోకం భిన్న దృష్టితో గ్రహిస్తుందనీ తెలిపారు.

బొంబాయి మార్కెట్

బొంబాయి జూన్ 16:

వెండి రెడి	రు.	195 15 0
బంగారం రెడి	రు.	120 6 0
పసరిని	రు.	78 8-0

హైదరాబాదు

హైదరాబాదు, జూన్ 16: (శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మానియా గంజ్, హైదరాబాదు.)

1 సన్నబియ్యం	రు. 65.50/75
2 కడుబియ్యం	59.00/61.00
3 అర్కుబియ్యం	54.50
4 19 నంబరు బియ్యం	60/68.75
5 కొటెబియ్యం	
11 తెల్లజొన్నలు	42.50/45.50
12 దివాతిజొన్నలు	35.50/36.50
13 పచ్చజొన్నలు	
14 పసుపు	65.00/89.00
15 కందులు	61.00/68
16 ఎర్రకందులు చిన్నవి	55.00/57
17 పెసలు	54/64
18 మినుములు	53/ 5.57
20 శెనగలు	45/46
21 తులవలు	39/40
22 వేరుశనగ	55/70
23 మిర్చి	120/250
24 చింతపండు	140/168
25 ఉల్లిగడ్డ	14/17
26 గోధుమలు	75/85
27 ఎఱ్ఱగోధుమలు	
28 మక్క గోధుమలు	
29 కుసుమలు	58.00/59.00
30 నువ్వులు	100/112
31 ఇలాతిపలుకు చిన్నది	70.75
32 ఇలాతిపలుకు పెద్దది	100/101
33 ఆముదాలు	65
34 పత్తిగింజలు	35/40.00
35 నూనె 12 శేర్లు	19
36 పెద్దకిందిపప్పు	88/92.00
37 చిన్నకిందిపప్పు	78/85.00
38 మినపప్పు	75/78
39 పెసరిపప్పు	84/90
40 శనగపప్పు	55/56
41 పీరకనగపప్పు	76.00
42 లంకపప్పు	65
43 పనిగూలు	146.25/153.12
44 ఇలాతికొయ	72

హైదరాబాదు వెండి బంగారు మార్కెట్

హైదరాబాదు, జూన్ 16: శ్రీ సుమద్రాల రాఘవులుగారి చంద్రయ్య, వెండి బంగారం వర్తకులు, సిద్దియాంబర్ బజారు, హైదరాబాదు:

1	బంగారం	119.25
2.	అశోక చీపురు	119 75
3.	పసరిని	79.00
4.	వెండి 100తులాలు	195.00
5.	చిల్లర తులం	2.00

మద్రాసు

వెండి బంగారం ధరలు

మద్రాసు, జూన్ 16:

పసరిని (చిల్లరధర)	రు.	80-0-0
పిట్లా బంగారం తులం		122-4-0
నూనా బంగారం	రు.	120-4-0
వెండిదిమ్మలు రెడీ (100తు)		200-8-0
వెండి చిల్లరధర (తులం)		2-1-0

ఆముదం

500 తిరుపత్తూరు		335

చక్కెర

(2 నెం)

పారిస్ 'ఎన్'	113/114
కలకత్తా	117.50

వేరుశెనగ X మూడు

(500 పౌండుల బాగుకు 1 కి)

మద్రాసు గిడంగిళ్ళ చిల్లరగా

ఎక్స్ పెల్లర్ 3% యస్. యస్. ఎ. రెడీ రూ. 376

(బాగుకు 1 కి॥ కూ 25 ఎక్స్ ఫైనా పన్ను అమ్మకాలపన్నుతో సహా)

వేరుశెనగపప్పు

(531 పౌండుల బాగుకు 1 కి)

(ఎంటికోలపు వేరుశెనగపంట)

సుపీరియర్	రు.	197
బోల్డు		192

కొబ్బరినూనె

(37½ పౌండుల డబ్బా 1-కి)

క్విలన్ యం. యస్.	రూ	40.00
అగోస్	రూ	38.75
రాజా	రూ	38.75

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్కు, జూన్ 15: జులై వాయిదా ధరలు ఈ వారం ఇలా ఉన్నవి:

ప్రారంభి ధర	32.35
ముగింపు ధర	32.38

ఉస్మానియా విద్యార్థుల జీతాల హెచ్చింపు

ఉపాధ్యక్షునితో విద్యార్థిప్రతినిధుల చర్చ

హైదరాబాదు, జూన్ 12: ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థుల జాతీయ యూనియన్ తాలూకు రాయబారవర్గం కొత్తగా చేరినవారికి జీతాలను 25% పెంచటంగూర్చి ఉపాధ్యక్షుడు శ్రీ డి. ఎస్. రెడ్డితో చర్చించాయి.

రాయబారవర్గంలో యూనియన్ అధ్యక్షుడు శ్రీ కె. ఎస్. దత్తు, ఉపాధ్యక్షులు శ్రీ టి. వి. మనోహర్, ప్రధాన కార్యదర్శి శ్రీ పి. గోవర్ధన్ రెడ్డి వున్నారు.

ఈ రాయబారవర్గం ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, విద్యామంత్రి, ఆర్థిక మంత్రి, రెవన్యూమంత్రులను కూడా కలుసుకొని ఈ విషయమై చర్చించదలచాయి.

మంచిర్యాలపురపాలక సంఘాధ్యక్షుడు

మంచిర్యాల, జూన్ 12: పురపాలక సంఘం ఇటీవల సమావేశమై, శ్రీ ఎస్. ఎల్. కొంతను అధ్యక్షుడుగా ఎన్నుకున్నారు.

శ్రీ ఎం. అర్జునరావు రాజీనామా ఇవ్వటంతో, అధ్యక్షుని ఎన్నిక తిరిగి జరుపవలసి వచ్చింది. (స్వ. వి.)

ఆకాశవాణి

గురువారం, జూన్ 18

హైదరాబాదు (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తి రంజని 7 తె. వా. 7-15 విజయవాడ వలె 7-45 సంగీత శిక్షణ 8 ఆం. వా. 8-15 హిం. వా. 8-30 హిందూస్థానీ సంగీత పాఠం.

మ॥ 12-30 స్త్రీల కార్యక్రమము (ఉర్దూ) 1 కార్మికుల కార్యక్రమము 1-30 ఘజల్ 1-50 తె. వా. 2 వయోలిన్ 2-10 ఉ. వా. 2-20 బి. వలె.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-5 ప్రాంతీయ వార్తలు 6-15 మరాటీలో కార్యక్రమము 7 తె. వా. 7-15 ఉర్దూ రూపకము 7-30 వేదం వెంకటరాయ శాస్త్రి: ప్రసంగము 7-45 రాగం, తానం, పల్లవి 8-30 రేడియో వార్తా వాహిని 8-40 విరామ సంగీతం 9 ఆం. వా. 9-15 ఉ. వా. 9-30 జాతీయ కార్యక్రమం 10 ముత్తులక్ష్మి మాధవన్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

(47.02 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

(30.86 మీటర్లు)

మ॥ 12-30 ముత్తులక్ష్మి మాధవన్, 1.00 ఎ వలె, 2-10 శాస్త్రీయ సంగీతం 2 30 వాతావరణ సూచన.

(60.14 మీటర్లు)

సా॥ 6.00 ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7.00 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-39 ఎ వలె, 9 15 లలిత సంగీతం. 9-30 ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-35 నాదస్వరం 6-40 భక్తి రంజని 7 తె. వా. 7-15 పేక జానసాహెబ్: నాదస్వరం 7-45 సంగీత శిక్షణ 8 ఆం. వా. 8-15 హిం. వా.

మ॥ 12-30 రూపక కార్యక్రమము 1 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే) 1-30 బాలల కార్యక్రమానికి పాట్రాయుడు (సంగీతం) 1-40 శాస్త్రీయ సంగీతం 1-50 తె. వా. 2 వయోలిన్ 2-10 ఉ. వా. 2-20 బి. వలె.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-5 ప్రాంతీయ వార్తలు 6-15 మరాటీలో కార్యక్రమము 7 తె. వా. 7-15 ఉర్దూ రూపకము 7-30 వేదం వెంకటరాయ శాస్త్రి: ప్రసంగము 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్ నుండి రిలే) 8-30 రేడియో వార్తా వాహిని 8-40 గానసుధ 9 ఆం. వా. 9-15 చిత్ర సంగీతం 9-30 జాతీయ కార్యక్రమం 10 షేక్ జాన్‌సాహెబ్: నాదస్వరం 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(319.1 మీటర్లు)

ఉ॥ 6-55 మంగళగానం 7. తుదిప్పాటలగళి 7.10 కార్యక్రమ వివరణ 7.15 తె. వా; 7-30 ఎస్. నరసింహులు 8. మధురగీతం.

మ॥ 1. మహిళామండలి 1-30 గాన మంజరి 1-40 హిం. వా; 1-50 సంగీత మాల 2. తె. వా; 2-10 వాతావరణ సూచన.

సా॥ 5-30 క్రికెట్ పోటీ సమీక్ష 6-05 ప్రాంతీయ వార్తలు (తెమిళం) 6-15 గ్రామస్థులకు (తెమిళం) 7-15 తె. వా; 7-30 ప్రసంగం (తెమిళము) 7 40 వాద్యసంగీతం 7-45 రాగం, తానం, పల్లవి: 8-30 రేడియో వార్తా వాహిని 8-40 వాద్యసంగీతం 8-45 సంగీతమాల 9-00 సి. జి. నిత్యానందం 9-30 నాటిక (తెమిళం) 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211.3, 41.32 మీటర్లు)

ఉ॥ 6-55 ఎ వలె 7 తె. వా. 7-15 సంగీతమాల 8 ఆం. వా.

(211.3, 31.28 మీటర్లు)

మ॥ 12 కార్మికుల కార్యక్రమము (తెమిళము) 12-30 ప్రసారసమాప్తి 1 కదంబం 1-30 ఆం. వా. 1-40 శాస్త్రి సంగీతం 1-50 తె. వా. 2 గీతిమంజరి

(211.3, 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతము 5-50 స్థానిక ప్రకటనలు 6 ఆం. వా. 6-05 ఎ వలె 6-15 ఎస్. శెంకర్ 7 తె. వా. 7-15 గోపువాద్యం 7-30 స్వాతి తిరునాళ్ కీర్తనలు 7-45 ఎ వలె 8-30 శ్రోతలు కోరినపాటలు 9 ఆం. వా. 9-15 గ్రంథ ఎ మీ జి. 9 30 సంగీత సమయం 10-15 క్రికెట్ పోటీ సమీక్ష 11 ప్రసార సమాప్తి.

రైతుల పట్ల పక్షపాత వైఖరి

సహకార వ్యవసాయంపై శ్రీ రంగా విమర్శ

పేరేచర్ల, జూన్ 8: పరిశ్రమల యాజమాన్యంలో భాగం వుంటేగాని కార్మికులు శ్రద్ధగా పనిచేయరని గుర్తించి అట్టి సౌకర్యం కల్పించడానికి ప్రయత్నిస్తున్న ప్రభుత్వం, రైతులకు భూములపై ఉన్న యాజమాన్యపు హక్కును లాగివేయ ప్రయత్నించడం ఏమి సబబని శ్రీ యన్. జి. రంగా మొన్న రైతాంగ విద్యాలయ ప్రారంభోత్సవ సభలో ప్రశ్నించారు.

శ్రీ సుబ్బైతీరామయ్య ప్రార్థన చేశారు. అధ్యక్షతవహించిన శ్రీ నాగినేని వెంకయ్య నాయకులను పరిచయం చేశారు. శ్రీ రంగా సభ ప్రారంభించేస్తూ నాగులూరు తీర్మానాలు ఏ విధంగా రైతును బానిసగా చేయగలవో వివరించారు. సహకార వ్యవసాయ ప్రవాహాన్ని ఎదుర్కొనేందుకు రైతు యోధులు ముందుకు రావాలని కోరారు. రైతుల భూములకే పరిమితులు పెట్టి, ఉన్నతోద్యోగుల, వ్యాపారస్థుల పాలాలకు యజమాన్ల రాబడికి పరిమితి విధించకుండా వుండటం పక్షపాతమన్నారు. గుజరాత్ రైతు నాయకులు శ్రీ దాదూభాయ్ అమీన్ మాట్లాడుతూ స్వయంవృత్తులను నిలబెట్టుకు పోవుటకు రైతులు కలసి పనిచేయాలన్నారు. శ్రీ రామచంద్ర పటేల్ ప్రసంగిస్తూ అధికారులు, పెత్తందార్లు, క్రింద పడేవుంచే దుర్గతి భ్రాంతి రైతులకు సంభవించ నివ్వరాదన్నారు. శ్రీ భాయిలాల్ పటేల్ ఉపన్యసిస్తూ గుజరాత్ రైతులు ఈ సహకార వ్యవసాయాన్ని ఎదిరించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు

సాయంత్రం శ్రీ నాగినేని వెంకయ్య విద్యాలయానికి ప్రారంభించేస్తూ వాణిజ్యపంటలపై పన్నులవిధింపును కొందరు శాసనసభ్యులు విధిలేక ఆమోదించారని, చెప్పారు. శ్రీ రంగా నాయకత్వాన సహకార వ్యవసాయాన్ని ఎదిరించాలని కోరారు.

ఒంగోలు తాలూకా కిసాన్ సమ్మేళనం

ఒంగోలు, జూన్ 9: తాలూకా కిసాన్ సమ్మేళన సమావేశం శ్రీ యన్. జి. రంగా అధ్యక్షతన మొన్న జరిగింది. శ్రీయుతులు యన్. విజయకుమార్, కొల్లారాపయ్య, నాగినేని వెంకయ్య, పసుపులేటి కోటేశ్వరరావు, మాట్లాడారు.

నాగులూరు తీర్మానాలను విమర్శిస్తూ తీర్మానించారు. బస్సు రేట్లు తిరిగి తగ్గించాలని కోరారు. జిల్లాలో సిగరెట్

లక్ష్మీ భవన్ అనెక్సీ
శ్రేష్టమైన శాకాహార భోజన.
విశ్రాంతి భవనము
664, గుప్తనగర్ రోడ్,
సికింద్రాబాద్
ఫోన్: 74202.

శుచికి
శుభ్రతకు
శ్రీవత్సవారి
శుబ్
నె వాడండి
SUB
శ్రీవత్స కెమికల్స్ & డ్రగ్స్
ప్రైవేట్ లిమిటెడ్. మద్రాసు-30.

కస్తూరి
ప్రత్యేక ఆకర్షణ గల
పరిమళ ద్రవ్యము
KASTURI
జేబురుమాలులో ప్రతినిత్యంవాడుటకు
పసందైన పరిమళద్రవ్యము
బెంగాల్ కెమికల్
కలకత్తా : బొంబాయి : కాన్పూరు.
మద్రాసు స్టేటుకు డిస్ట్రిబ్యూటర్లు,
మెసర్స్ ఆర్. ఎల్. గౌండర్ & కం.
59, బందరు వీధి, మద్రాసు-1.
ఆంధ్ర స్టేటుకుడిస్ట్రిబ్యూటర్లు: మెసర్స్ సత్యనారాయణపార్థసి, కుమ్మరవీధి, విజయవాడ-1 & విజయనగరం.

శాస్త్రీయ పద్ధతిలో, వ్యాపార సరళిన
ఇండియాలో
ప్రప్రథమమున
తయారుకాబడిన
ఫౌన్‌టెన్ పెన్
ఇంకు.
కృష్ణవేణి ఇంకు
(బారిఫ్ బోర్డు రిపోర్టు, ఏప్రిల్-1950)
సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
సెషనల్ ట్రేడర్స్ సంస్థ
హైదరాబాద్ జిల్లాకు డిస్ట్రిబ్యూటర్లు:
విజయలక్ష్మి స్టోర్స్,
1684, మహంకాళి వీధి,
సికింద్రాబాద్ (A. P.)

ప్రకటన

ప్రభుత్వ వ్యాయామ విద్య కళాశాలలో ప్రవేశం

హైదరాబాదు (ఎ. పి.) లో ఫతేమైదాన్ సమీపంలోని ఆలియా స్కూలులోగల ప్రభుత్వ వ్యాయామవిద్యాకళాశాలలో ఈ క్రింది రెండు కోర్సులలో ప్రవేశం లభించగలదు.

1. పట్టభద్రులకు ఒక విద్యాసంవత్సరపు డిప్లొమా కోర్సు (20 మంది పురుషులు, 5 గురు స్త్రీలు).
2. ఇంటర్మీడియేటు లేక పి.యు.సి. పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకూ లేదా సెకండరీ గ్రేడు లేక స్కెటకట అయి శిక్షణ పొందిన అభ్యర్థులకు ఒక విద్యాసంవత్సరపు హెడ్ టీచర్ గ్రేడు సర్టిఫికెటు కోర్సు (25 మంది పురుషులు, 20 మంది స్త్రీలు).

విద్యార్థులు, విద్యార్థినులకొరకు ప్రత్యేక వసతిగృహసౌకర్యాలు కల్పించబడగలవు. నిర్దిష్టభారాలపై వ్రాసిన దరఖాస్తులను కళాశాల ప్రిన్సిపాలుకు 1959 జూన్ 20 వ తేదీలోగా దాఖలు చేయవలెను. అవసరమైన సమాచారంతోపాటు దరఖాస్తుఫారం లను కళాశాల కార్యాలయంనుండి 50 నయా పైసలను కార్యాలయంలో గాని మనియార్డరు ద్వారా గాని చెల్లించి పొందవచ్చును.

ఇంటర్వ్యూలు, ప్రస్తుత పరీక్ష ద్వారా ప్రవేశం లభించవలసి యుండగలదు. వివరాలు సంబంధించిన ప్రకటన కళాశాల ప్రకటన బల్లపై వేయబడగలదు.

(సం.) ప్రిన్సిపాల్,
ప్రభుత్వ వ్యాయామ విద్య కళాశాల,
హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్.

1959 ఓట్లర్ జాబితాలు

ఆక్షేపణలకు గడువు

హైదరాబాదు, జూన్ 15: 1959 సంవత్సరం తాలూకు ఓటర్ల జాబితాలలో పేర్లు నమోదు చేయించుకొనుటకు, ఆక్షేపణలు తెలుపుకొనుటకు గడువు నిర్ణయించి ప్రభుత్వం ప్రకటించింది.

ఈ ప్రకటన పత్రికా సిద్దిపేట, దొర్నకల్ దోమ్ముట్, చిల్లంచెర్ల నియోజకవర్గాల తాలూకు క్లయిములను, ఆక్షేపణలను జూలై 15 లోగ పంపవచ్చును. పశ్చిమ గోదావరిజిల్లా, తెలంగాణాలోని మిగిలిన నియోజకవర్గములు నుండి క్లయిములు ఆక్షేపణలు తెలుపుకొనుటకు జూలై 1 వ తేదీ ఆఖరు తేదీగా నిర్ణయించారు.

క్లయిము ఫారములు తహశీల్దార్లు, డెప్యూటీ తహశీల్దార్లు హైదరాబాదు, సికింద్రాబాదు కార్పొరేషనుల అసిస్టెంటు కమిషనర్లు వద్ద లభిస్తాయి. వానిని భర్తీచేసి గ్రామోద్యోగులకు, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లకు పంచాయతీల ఎగ్జిక్యూటివు ఆఫీసర్లకు, మునిసిపలు కమిషనరుకు అందజేయవచ్చును, లేదా రిజిస్టర్డు టపాలో రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుకుగాని జంటనగరాల కమిషనర్లకుగాని పంపవచ్చును.

అంతర్రాష్ట్రీయ దొంగల అరెస్ట్

నాటుబాంబులు బాకులు స్వాధీనం

హైదరాబాదు, జూన్ 13: అంతర్రాష్ట్రంగా పేరు మోగిన దోపిడీ దొంగలు గుండేరావు, తుర్కెబాజ్ ఖాన్ అను అలాల్ గ్రామంలో ఈ నెల 8 వ తేదీ రాత్రి జహీరాబాదు పోలీసు జవానులు ఇద్దరు కలిసి అరెస్టు చేసినట్లు ఇక్కడికి వర్తమానం చేరింది.

గ్రామంలో పహరా తిరుగుతూ వుండగా అక్కడక్కడ చరిస్తున్న అయిగురుగు మనుష్యులు ఈ పోలీసులకంటబడ్డారు. పోలీసులు సవాల్ చేసేటప్పటికి అందులో ముగ్గురు తమ సహచరులు ఇద్దరిని వదిలేసి పారిపోయారు.

మిగిలిపోయిన ఇద్దరిని సోదాచేయగా ఒక టార్చి, నాటు బాంబులు, బాకులు దొరికాయి. ఈ ఇద్దరిని పి. పి. సి. శెక్షన్ 399 క్రింద అరెస్టుచేశారు. పరారీ అయిన వారికోసం దర్యాప్తు జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్ బొంబాయి రాష్ట్రాలు రెంటికీ తలనొప్పిగ పరిణమించిన ఈ ముఠాను విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నారు.

జిల్లాజడ్జీల నియామకం

హైదరాబాదు, జూన్ 14: ఈ క్రిందివారిని ప్రభుత్వం జిల్లా సెషన్సు జడ్జీలుగ నియమించారు.

(1) శ్రీ మంతెన రామచంద్రరాజు, అడ్వకేటు, హైదరాబాదు. (2) శ్రీ టి. చంద్రశేఖరరెడ్డి అడ్వకేటు, పబ్లిక్ ప్రాసిక్యూటరు, అనంతపురం. (3) శ్రీ ఎస్. మధుసూదనరావు, అడ్వకేటు, శ్రీ కాకుళం. (4) శ్రీ మహమ్మద్ రఫీ వుద్దీన్ అహమ్మద్ అన్సారీ, అడ్వకేటు, పబ్లిక్ ప్రాసిక్యూటరు, నెల్లూరు.

వీరు వరసగా విశాఖపట్నం, కృష్ణా, గుంటూరు, అనంతపురం జిల్లాల్లో పని చేస్తారు.

శ్రీయుం. రామచంద్రరాజు పనిలో చేరిన తరువాత విశాఖపట్నం అదనపు జిల్లా, సెషన్సుజడ్జీ శ్రీ వై. వంకటేశ్వరరావు శ్రీ బి. రాఘవయ్యస్థానే శ్రీ కాకుళం అదనపుజిల్లా సెషన్సుజడ్జీగా పని చేస్తారు. శ్రీ రాఘవయ్య సబ్ జడ్జీగ మారుతారు.

శ్రీ టి. చంద్రశేఖరరెడ్డి పనిలో చేరినతరువాత కృష్ణా అడిషనల్ జిల్లా సెషన్సుజడ్జీ శ్రీ ఎ. యల్. నరసింహారావు సబ్ జడ్జీగ మారుతారు.

శ్రీ ఎస్. మధుసూదనరావు భార్జీలీసుకున్నతరువాత గుంటూరు అడిషనల్ జిల్లా సెషన్సుజడ్జీ శ్రీ యం. రామమూర్తి జూన్ 11 నుండి రిటైరు అయిన శ్రీ పి. మోహనరావునాయుడు స్థానే పశ్చిమ గోదావరిజిల్లా సెషన్సు జడ్జీగ పనిచేస్తారు.

నిద్రపోతున్న స్త్రీల నగలచోరి

హైదరాబాదు, జూన్ 13: సుల్తాన్ బజార్ లోని ప్రతాపగిరిజీ కోటివద్ద వేర్వేరు తాలూకు ఇద్దరు స్త్రీలు నుండి ఎవరో రెండు వేల రూపాయల విలువగల నగలను దొంగిలించారు.

హిమాయత్ నగర్ వాసి శ్రీ టి. జె. రెడ్డి ఇంట్లో పెళ్ళికి వచ్చిన ఆడవాళ్ళు కొందరు ప్రతాపగిరిజీ కోటీలరండాలో పడుకున్నారు. అర్ధరాత్రి లేచి చూసుకునేసరికి అందులో ఇద్దరి స్త్రీల నగలు కనిపించలేదు. ఈ స్త్రీలు పెట్టుకున్న గుర్తులుకూడా పోయిన నగలలో వున్నాయి. ఈ దొంగతనము విషయమై నగర పోలీసు సెంట్రల్ విభాగం వారు దర్యాప్తు చేస్తున్నారు.

ముఖ్యమంత్రి కార్యక్రమం

హైదరాబాదు, జూన్ 14: ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి జూన్ 17 వ తేదీన నిజామాబాదుజిల్లా కామారెడ్డిపల్లి ఆరాత్రికి తిరిగివస్తారు.

తంతి తపాలా శెలవు

మద్రాసు, జూన్ 15: ఇద్-ఉల్-జుహాకు గాను 18 వ తేదీ శుక్రవారం తంతి, తపాలా కార్యాలయాలకు శెలవు దినంగా ప్రకటించారు.

అనంతపురంజిల్లాలో పెట్టిశిస్తు పూర్తిగా మాఫీ

హైదరాబాదు, జూన్ 15: అనంతపురంజిల్లాలో అనావృష్టి ఫలితముగా ఆయఅనాలు అంతకు తక్కువవంట వున్న గ్రామాలకు ప్రభుత్వం పెట్టిశిస్తు పూర్తిగ రిమిషన్ ఇచ్చారు.

ఏడు తాలూకాలు ఒక సబ్ తాలూకాలోని 520 గ్రామాలు అనావృష్టి దెబ్బతిన్నాయి. ఈ గ్రామాలలో 1958 ఫసలీ భూమిశిస్తు బకాయిల వసూలునుకూడా ప్రభుత్వం ఒక సంవత్సరం వాయిదా వేశారు.

వరదవల్ల నష్టపడిన రైతులకు సహాయం

విత్తనాల పంపిణీ

యలమంచిలి, జూన్ 7: కిందటి ఆక్టోబరులో శారదానది వరదవల్ల ఈ తాలూకాలో నష్టపడిన 180 మంది రైతులకు 850 కుంచాల రామసాగరం విత్తనాల ధాన్యం నిన్న తాలూకా ఆఫీసులో జిల్లా కలెక్టరు శ్రీ వి. జి. నాయుడు, అసిస్టెంట్ కలెక్టరు శ్రీ అజిత్ సింగ్ అధ్వర్యాన తహసీల్దారు శ్రీ పి. ఎస్. ప్రకాశరావు, శ్రీ గడ్డం సన్యాసిరావుగారలు పంచిపెట్టారు.

శారదానది వరదలవల్ల నష్టపడిన పల్లపుగ్రామాల రైతుల సహాయానికి 31 కొటాబస్తాలధాన్యం సేకరించి, ఎకరం, ఎకరంలోపు రైతులకు విత్తనాలకోసం పంపిణీ చేయ్యాలని జిల్లా సర్వోదయ సేవాసంఘం కార్యదర్శి శ్రీ గడ్డం సన్యాసిరావు, శాసనసభ్యుడు శ్రీ సి. వి. సూర్యనారాయణ రాజు, ఇంకా 40 మంది కార్యకర్తలూలోగడ నిర్ణయించారు. తదనుగుణంగా ధాన్యం సేకరించారు. గ్రామాధికారులచేత తియారు చేయించిన పేదరైతుల జాబితా ప్రకారం ఎకరానికి—ఎకరంలోపు రైతులకు ఒక్కొక్కరికి యాభై కిలోల చొప్పున నిన్న పంపిణీ చేయించారు. (స్వ. వి.)

'చుట్టలమీద పన్ను రద్దు చేయాలి'

రాజమండ్రి పొగాకు వర్తక సంఘం విజ్ఞప్తి

రాజమండ్రి, జూన్ 12: పొగాకు మీద ఎటూ పన్ను ఉన్నది కనుక చుట్టల మీద పన్నును రద్దుచేయు వలసినదిగా ప్రభుత్వానికి రాజమండ్రి పొగాకు వర్తక సంఘంవిజ్ఞప్తిచేసింది. ఈ సంఘం వార్షిక సమావేశానికి రాజమండ్రి వాణిజ్యమండలిఅధ్యక్షుడు శ్రీ దేవతి రామమోహనరావు అధ్యక్షతన విశదించారు. సంఘం అధ్యక్షుడు శ్రీ కొప్పూరి నాగిరెడ్డి స్వాగతం చెప్పారు. సహాయ కార్యదర్శి శ్రీ పల్లా నరసింహారావు వార్షిక నివేదిక చదివారు.

శ్రీయుతులు కొంపెల్లూడి వెంకటేశ్వరరావు, శ్రీ కాకుళిపు సత్యానందం గారలు ప్రసంగించారు.

ఈ కింది కార్యవర్గం ఎన్నికైనది: అధ్యక్షుడు - శ్రీ కొప్పూరి నాగిరెడ్డి, ఉపాధ్యక్షుడు-శ్రీ కేసవరపు వెంకట రమణయ్య ప్రధాన కార్యదర్శి-శ్రీ విలికల తాతబ్బాయి సహాయ కార్యదర్శి - శ్రీ పల్లా నరసింహారావు. కోశాధికారి-శ్రీ ఆవాపు పక్షిగు కార్యవర్గ సభ్యులు-శ్రీయుతులు కోనేనేడి వల్లభరావు, కొక్కర్ల పూడి రామమూర్తి, దాట్ల వంకట నరసింహరాజు, కోన బాపన్నయ్య, కోన అప్పారావు, బూర అప్పారావు, సూరపురెడ్డి వీరవంకట్రావు, అడాల సోమరాజు, కుళ్ళిపల్లి సీతారామయ్య, కాట్నా సీతారామయ్య గారలు. శ్రీ నరసింహారావు వందన సమర్పణచేశారు. (స్వ. వి.)

వనపర్తికి విద్యుత్ సరఫరాలో జాగు

నిరాహారదీక్షకు నిర్ణయం

హైదరాబాదు, జూన్ 15: వనపర్తి విద్యుచ్ఛక్తి సంఘం యాజమాన్యమున వనపర్తిలో ఈ నెల 12 తేదీన జరిగిన సభలో తమ లక్ష్యప్రాప్తికోసం స్థానిక పౌరులలో ఒకరు నిరవధికంగా నిరశన దీక్ష పూనాలని నిశ్చయించారు.

విద్యుత్ సరఫరా విషయంలో ప్రభుత్వంవారి జాప్యమును విమర్శిస్తూ ఒక తీర్మానం చేశారు.

పావురాల విద్యుచ్ఛక్తి సహాయ సౌర్యం

పామర్రు, జూన్ 12: పామర్రులో విద్యుచ్ఛక్తి దీపాలకు విద్యుచ్ఛక్తిశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ సి. హెచ్. గోశయ్య ఈనెల 5 వ ప్రారంభోత్సవం చేశారు. సభను శ్రీ కె. నారాయణరెడ్డి ప్రారంభించారు. శ్రీయుతులు సి. వి. రావు; ఎస్. నారాయణగారలు ప్రసంగించారు. శ్రీ నందిపాటి పిచ్చిరెడ్డి వందన సమర్పణచేశారు. స్వ. వి.

విక్టోరియా స్మారక గృహం

కీ॥ శ్రీ రఘురామయ్య పరిశీలన

హైదరాబాదు, జూన్ 14: రక్షణ శాఖ ఉపమంత్రి శ్రీ కొత్తి రఘురామయ్య జూన్ 9 వ తేదీన సరూర్ నగర్ లోని : కోరియా స్మారక గృహమును దర్శించారు. వారివెంట ఆంధ్రప్రదేశ్ ప్రజాపార్టీ కార్యదర్శి శ్రీ చిద్దూరు కామేశ్వరరావు, సరూర్ నగర్ గ్రామ పంచాయతి అధ్యక్షుడు వున్నారు. పైసంస్థ మూసరిపోయి డెంటు మంత్రికి స్వాగతం ఇచ్చారు. ఈ గృహంలో వుండే అనాథులు గౌరవ అభిమానం చేశారు.

ఈ అనాథాశ్రమం పని చేస్తున్న తీరును శ్రీ కామేశ్వరరావు ఉపమంత్రికి వివరించి ఈ మందిరమును గురుకుల ఉన్నత పాఠశాలగ మార్చదలచినట్లు చెప్పారు.

శ్రీ రఘురామయ్య గ్రామంలోని ఖాదీ గ్రామోద్యోగ విద్యాలయానికి కూడా వెళ్లి అక్కడ జరుగుతున్న పనిని చూచారు. ఇక్కడ మంత్రికి స్వామి రామానందతీర్థ, విద్యాలయం ప్రధానాచార్యులు శ్రీ శిర్మన్ స్వాగతం ఇచ్చారు. మంత్రి మాట్లాడుతూ ఖద్దరును, స్వదేశీ పరిశ్రమలను ప్రోత్సహించటం చాలా అవసరం అన్నారు.

ఉపమంత్రి గౌరవార్థం గ్రామ పంచాయతీ అధ్యక్షుడు కామేశ్వరరావు, ఉపాధ్యక్షుడు శ్రీ కరణం రయ్య తేనీటివిందు చేశారు. ఈ సందర్భంలో ప్రసంగిస్తూ సరూర్ నగర్, జెరామల్ గూడా, లింగోజిగూడాలను హరిజనుల ప్రాంతంగా ప్రకటించాలని శ్రీ కామేశ్వరరావు సూచించారు.

1958 లో ఉత్తమ తెలుగు చలనచిత్రం

మెటి నటీనటులకు దర్శకులకు బహుమతులు

మద్రాసు, జూన్ 15: 1958 ఉత్తమ తెలుగు చిత్రం నటుడు, నటి, దర్శకుడు, నిర్మాతలకు నిన్న సాయంత్రం ఆంధ్రఫిలిం జర్నలిస్టుల సంఘం బహుమతులు ఇచ్చి సత్కరించింది.

దక్షిణభారత హిందీ ప్రచారసభి అవరణలో జరిగిన సమావేశమునకు మద్రాసు శాసనసభి సభాపతి డాక్టరు. యం. కృష్ణారావు అధ్యక్షతవహించి బహుమతి ప్రదానం చేశారు.

ఈ సంఘం అధ్యక్షుడు శ్రీ ఇంటూరి వంకటేశ్వరరావు సదస్యులకు స్వాగతం చెప్పుతూ వారి సంఘ నిర్ణయాలను వల్లడించారు.

ఉత్తమ చిత్రం: మంచి మనసుకు మంచిగోజులు, నిర్మాత: శ్రీ అశ్వద్ధనారాయణ దర్శకుడు: శ్రీ కె.వి. రెడ్డి, నటుడు, శ్రీ ఎ. నాగేశ్వరరావు, నటి శ్రీమతి అంజలీదేవి, బిలన్: అర్. నాగేశ్వరరావు, హాస్యనటుడు: రేలంగి, సినిమా ఫోటోగ్రఫర్ : కమల ఘోష్, రచయిత : ఆచార్య ఆత్రేయ, సంగీత దర్శకుడు ఎస్. రాజేశ్వరరావు.

బహుమతులు ఇచ్చిన అనంతరం కళాకారులను శ్రీ కృష్ణారావు అభినందించారు.

ప్రజానీకంపై సినిమాల ప్రభావాన్ని గురించి జాతీయ లాన్ని పెంపొందించే విధంగా చిత్రప్రదర్శనను నిర్వహించాలని డాక్టరు కృష్ణారావు చెప్పారు.

రైల్వేహమాల్స్ కార్పొరేషన్‌లో చోరీ డబ్బు 10 వేలు స్వాధీనం

కార్పొరేషన్ క్యాషియర్, సంయుక్త కార్యదర్శి గంగారాంల అరెస్టు

హైదరాబాదు, జూన్ 15: సెంట్రల్ రైల్వే హమాల్స్ కార్పొరేషన్‌లో జరిగిన దొంగతనం సందర్భమున నగరపోలీసులు ఇద్దరు వ్యక్తులను అరెస్టుచేసి వారినుండి రు 10 వేలను స్వాధీనం చేసుకున్నారు. పోయిన మొత్తం రు 11, 500 లు.

అరెస్టుఅయిన వారు కార్పొరేషన్ కాషియర్ నరసింగరావు, సంయుక్త కార్యదర్శి గంగారాం.

సంఘం అధ్యక్షుడు డాక్టరు యన్. యం. జయసూర్య జూన్ 8 న చేసిన ఫిర్యాదును పురస్కరించుకొని అసిస్టెంటు కమిషనర్ శ్రీ హనుమంతరాయుడు స్వయంగా ఈ కేసును దర్యాప్తుచేశారు.

దర్యాప్తులో నరసింగరావు, గంగారాం కుమ్మకుఅయి ఈ మొత్తమును దొంగలించినట్లు తేలింది. ఇన్‌స్పెక్టరు పుల్లారెడ్డి వీరిని అరెస్టు చేసి రు 10 వేలను స్వాధీనపరచుకున్నారు.

లక్షటన్నుల బియ్యం సేకరణ

రాష్ట్రప్రభుత్వం కొనుగోలు పథకం మంజూరు

హైదరాబాదు, జూన్ 15: ఎద్దడి నెలల్లో చౌకధర దుకాణాల ద్వారా కొన్ని ప్రాంతాలకు సరుకు సరఫరా చేసే నిమిత్తం ఆంధ్ర ప్రాంతంలో మిగులు జిల్లాల్లోని బియ్యం మిల్లర్లు, వ్యాపారస్థులనుండి లక్ష టన్నుల బియ్యం కొని నిల్వవుంచే పథకమును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంజూరు చేశారు.

ధరలను స్థిరంగా వుంచవలసిన అవసరమును గుర్తించి మిల్లర్లు, వర్తకులు ఈ సందర్భంలో ప్రభుత్వంతో సహకరించగలరని సే అశించుకూడా ప్రకటనలో ప్రభుత్వం వ్యక్తంచేశారు.

ఆరోగ్యాభివృద్ధి పరిశీలనా సంఘం

ముగ్గురు ఆంధ్ర ప్రముఖులకు సభ్యత్వం

న్యూఢిల్లీ, జూన్ 13: 1949 లో భోర్ కమిటీవారు ప్రమరించిన నివేదికి తిరస్కారి ప్రజారోగ్యంలో అభివృద్ధి ఎలావుంది సమీక్షించి నివేదించేందుకు భారతి ప్రభుత్వం డాక్టర్ ఎ. లక్ష్మణస్వామి ముదలియార్ అధ్యక్షతన క్రింద ఒక సంఘాన్ని నియమించారు. సభ్యుల్లో శ్రీ మెంటలికంటి తిరుమలరావుగారు (పార్లమెంటు సభ్యులు) మేజర్ కె. ఎన్. రావు (ఆరోగ్యశాఖ డైరెక్టరు అంధ్రప్రదేశ్) డాక్టర్ మిస్ హెచ్. ఎమ్. లాజరస్. కింగ్ జార్జి హాస్పిటల్ విశాఖపట్టణం లు వున్నారు.

పరిశీలనా ప్రకారం సంఘంవారు భోర్ కమిటీ నివేదిక తిరువాతి దేశంలో వైద్యచికిత్సా సౌకర్యాల అభివృద్ధి, ప్రణాళిక, ద్వితీయ పంచవర్ష ప్రణాళికలు క్రింద ఆరోగ్య అభివృద్ధి పథకాల పనితీరు చేశారు. దేశంలో ముంగు ముంగు ఆరోగ్యాభివృద్ధి యే ప్రణాళికలు, యే ప్రకారం నిర్వహించాలో సూచిస్తారు.

వివిధ సంస్థలు, పెద్దలు పంపిన సంజాయిషీలను శ్రీ పి. శివరాం వినిపించారు.

బహుమతులు ఇచ్చి తమని ఇల్లా ప్రోత్సహిస్తున్నందుకు కళాకారులు ఫిలిం జర్నలిస్టులకు కృతజ్ఞత తెలిపారు. గౌతమ ఆచార్య వందనములర్పించారు.

తెలుగులో ఏటా 6 సంపుటాలు గాంధీ సాహిత్య ప్రచురణ

గాంధీ స్మారకనిధి ఆంధ్రశాఖ నిర్ణయం: లక్షరూపాయలు కేటాయింపు

హైదరాబాదు, జూన్ 15: గాంధీ స్మారకనిధి (ఆంధ్రరాష్ట్ర) విభాగం ఈ నెల 10 తేదీన కోళ్ళనాడులో సమావేశమై తెలుగులో గాంధీ సాహిత్యమును ప్రచురించాలని నిశ్చయించి, అందుకనిమిత్తం నాలుగుసంవత్సరముల మీద ఖర్చుక్రింద లక్షరూపాయలు ఏర్పాటుచేశారు. సాలీనా ఆరు సంపుటాలకు తక్కువ గాకుండా ప్రచురించదలచారు.

ఎప్పటికప్పుడు ఈ ప్రచురణ కార్యక్రమంలో సలహాఇచ్చే నిమిత్తం సభాపతి శ్రీ కాళేశ్వరరావు అధ్యక్షతనుండి ఒక సలహామండలిని ఏర్పాటు చేశారు. ఈ మండలికి శాసనపరిషత్ అధ్యక్షుడు పద్మభూషణ్ శ్రీ మూడుపాటిహనుమంతరావు ఉపాధ్యక్షులుగనూ డాక్టరు యం. వి. కృష్ణారావు కన్వీనరుగా పనిచేస్తారు. సభ్యులలో సర్వశ్రీ మాటూరి సత్యనారాయణ కోటూరి వెంకటేశ్వరరావు, తెన్నేటి విశ్వనాథం, నెలిదండి శ్రీనివాసరావు ప్రభృతులు వున్నారు.

అత్యధికముగ ఒక సంపాదక మండలిని కూడా ఏర్పాటుచేశారు: స్వశ్రీ గుమ్మనంటి జగన్నాథశాస్త్రి, మునికొండ సత్యనారాయణశాస్త్రి, స్వామి సత్యప్రకాశ్ (మే పెజింగ్ ఎడిటరు) తిల్లా ప్రసాద ప్రకాశరాయుడు, యం. సోమశేఖరశర్మ, క్రోవ్విడి లింగరాజు నండూరి వంకటకృష్ణమాచారి సంపాదకవర్గ సభ్యులుగ వుంటారు.

తెలుగు గాంధీ సాహిత్య ప్రచురణ సంపాదకవర్గ కార్యాలయం కాకినాడలో వుంటుంది.

డాక్టరు యం. వి. కృష్ణారావు అధ్యక్షతను జరిగిన సభకు ఆంధ్రశాఖ గాంధీ స్మారకనిధి సభ్యులు శ్రీ ప్రభాకర్ జి, శ్రీమతి ఆర్. కె. అనంతలక్ష్మి, శ్రీ సి. హెచ్. వి. పి. మూర్తిరాజు డాక్టరు ఎ. బి. నాగేశ్వరరావు, శ్రీ రామానంద్ (సంబాలక్) వున్నారు. ప్రత్యేక ఆహ్వానంపై అయ్యదేవర కాళేశ్వరరావు, శ్రీ స్వామి సత్యప్రకాశ్, శ్రీ ముదుగంటి జగన్నాథశాస్త్రి హాజరయ్యారు.

ఎన్. జి. వోల జీతాల సమస్య

ప్రదేశ్ కాంగ్రెస్‌కు ముఖ్యమంత్రి హామీ

హైదరాబాదు జూన్ 15: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం నిన్న గాంధీ భవనంలో శ్రీ పిడతల రంగారెడ్డి అధ్యక్షతను సమావేశమై నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల జీతాల హెచ్చింపు గురించి బ్రహ్మానందరెడ్డి సంఘం రంగారెడ్డి సంఘం సమర్పించిన నివేదికల ఫలితముగా ఏర్పడిన పరిస్థితిని గురించి సమాలోచన జరిపారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి కొందరు యన్. జి. ఓ నాయకులు మంత్రులను బహిరంగంగా విమర్శించడం శోచనీయమని అట్టివారిపై చర్య తీసుకోవాలనీ, అటే వారి అపరాధానికి మించి వారికి కూడా సౌకర్యాలు లేకుండా చేయడం బాగుండదని కార్యవర్గంలో కొందరు అభిప్రాయం వెలిబుచ్చారట. నాన్‌గెజిటెడ్ ఉద్యోగులు ప్రస్తుత పరిస్థితిపై 23, 24, 25 తేదీలలో రాష్ట్రవ్యాప్తముగా ఉద్యోగుల అభిప్రాయాలను బాలెటు ద్వారా తీసుకోనడానికి సన్నద్ధులైనారు. 27 వ తేదీన వరంగల్లులో రాష్ట్ర యన్. జి. ఓల సమావేశం జరుగుతుంది.

ప్రభుత్వంవారు ఈ విషయమై నిర్ణయం చేసే ముందు ఉద్యోగుల సంఘం కార్యకలాపాలను పరిశీలిస్తున్నారు.

ప్రభుత్వానికి శ్రీరాములు విజ్ఞప్తి

కాకినాడ, జూన్ 9: యన్ జి. వో. సంఘ కార్యకర్తలను జబలీలు చేయుటం, సంజాయిషీ కోరటం, తొలగించటం, ద్వారా హింసించి చివరకు వారిని రాజకీయవాదులుగా మార్చివద్దని ప్రభుత్వానికి రాష్ట్ర యన్. జి. వో. సంఘ నాయకుడు శ్రీ శ్రీ రాములు విజ్ఞప్తి చేశారు.

సభకు ముందు ఊరేగింపు చేశారు. సభికులకు శ్రీ రామకృష్ణరావు, శ్రీ డి. గోపాలశర్మ, స్వాగతమిచ్చారు. శ్రీ శ్రీరాములు ప్రసంగిస్తూ వేతన సంఘం నివేదిక లోపాలను సవరించమని కోరడమే నేరంగా పరిగణించటం, నాగరక ప్రభుత్వ లక్షణం కాదన్నారు. ప్రభుత్వ ప్రతికూల దర్యాప్తులను విమర్శించారు. ఇందువల్ల యన్. జి. ఓ. ల ఉద్యమానికి మరింత బలం చేకూగుతుందన్నారు. ఈ ఉద్యమం యన్. జి. వో. ల జీవన్మరణ సమస్యగనీ, ఇది అన్ని రాష్ట్రాలకు వ్యాపించగలదని చెప్పారు. పని గంటల హెచ్చింపుకు ఆక్షేపణ తెలిపారు.

సభకు శ్రీ కె. యస్. స్వామి అధ్యక్షతి వహించారు. శ్రీ రామకృష్ణరావు వందనమర్పించారు.

వి. పి. రాఘవాచారి విమర్శ

హైదరాబాదు, జూన్ 14: ఆంధ్రా యన్. జి. ఓలు కమ్యూనిస్టుల చేతుల్లో కీలుబొమ్మలు అయినారంటూ కొంతమంది చేస్తున్న ఆరోపణను విమర్శిస్తూ ప్రభుత్వ ఉపాధ్యాయుల యూనియన్ అధ్యక్షుడు శ్రీ వి. పి. రాఘవాచారి ఇవ్వాళ ఒక ప్రకటన చేశారు.

తమ ఉద్యమానికి రాజకీయాలతో సంబంధంలేదని ఆంధ్రా యన్. జి. ఓలతో కూడిన సమిష్టి కార్యాచరణ సమితి అనేకసార్లు ప్రకటనలు, ఉపన్యాసాలద్వారా స్పష్టంచేసి వున్నారనికూడా శ్రీ రాఘవాచారి తెప్పారు.

"ఇది దాదాపు రెండు లక్షలమందికి తక్కువ వేతనాలు పొందేవారి వుద్యమం. ఇందులో తెలంగాణాలోని 28 వేల ప్రభుత్వ అధ్యాపకులు రెండు ప్రాంతాలకు చెందిన 50 వేల మంది నాల్గవతరగతి ఉద్యోగులు, ఆంధ్రప్రాంతంలోని 60 వేలమంది ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు వున్నారు. ఈ ఉద్యమాన్ని ఆంధ్రా యన్. జి ఓల వుద్యమమని పేరుపెట్టటం తప్పు. ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘం పదేళ్ళనుండి పనిచేస్తున్నది. దాని చరిత్రను గమనించినవారికి అది రాజకీయాలతో ప్రమేయంలేకుండా స్వతంత్రంగా వ్యవహరిస్తున్న సంగతి గోచరం కాగలదు" అనికూడా శ్రీ రాఘవాచారి ప్రకటనలో తెలియజేశారు.

ప్రభుత్వం ఇవ్వదలచిన ఇంక్రిమెంటు బహుమతిని నిరాకరించినందుకు శ్రీ రాఘవాచారి తెంగాణా యన్. జి. ఓలను అభినందించారు.

భారత ప్రభుత్వము
3½% బాండ్లు 1969 జారీవిలువ రు 100 (నామినల్) కు రు 98-85 1-7-1969 తేదీవాడు చెల్లింపబడును.
4% ఋణము 1979 జారీ విలువ రు 100 (నామినల్) కు రు 100 1-7-1979 తేదీవాడు చెల్లింపబడును.
పై బాండ్లకు, ఋణములకు చందాలు యేక కొలమునవే తీసికొనబడుచూ, సుమారు రు 175 కోట్ల మొత్తమునకు పరిమితము చేయబడును. చందాలు (i) రొకుగుగా లేక చెక్కులుగా చెల్లించవచ్చును. లేక (ii) 1959-61 సెకండ్ విక్టరీ 3% సెక్యూరిటీలుగాను లేక 2½% హైదరాబాద్ 1954-59 ఋణపత్రములలోను, చెల్లించవచ్చును. ఈ క్రింది ప్రకారము మార్పు చేయుటకు అంగీకరింపబడును.
3% సెకండ్ విక్టరీలోని 1959-61 రు 100లకు రు 100(నామినల్)
2½% హైదరాబాద్ లోని 1954-59 రు 85 71 లకు రు 85-50 లేక ఓ. ఎస్. రు 100 (నామినల్)
మార్పుదలకు దాఖలు చేసిన 3% సెకండ్ విక్టరీ లోని 1959-61 మీదను 2½% హైదరాబాద్ లోని 1954-59 మీదను 30-6-59 తేదీ వరకు ఆ తేదీలో చెరి, రావలసిన వడ్డీ చెల్లింపబడును. క్రొత్త బాండ్లకు, ఋణము 1-7-59 తేదీ నుండి వడ్డీ చెల్లింపబడును. వడ్డీ ఆగు వెలలకొక మారు జనవరి 1 వ తేదీన, జూలై 1 వ తేదీన చెల్లించబడును.
చందాల వసూలు 1-7-59 తేదీ నుండి ప్రారంభింపబడి, 8-7-59 తేదీవరగాని నోటీసు లేక నే అంతకు ముందుగాని ముగింపబడును.
బాండ్లకు, ఋణములకు దరఖాస్తులు తీసుకొనే ఆఫీసులు :—
(ఎ) బెంగుళూరు, బొంబాయి, కలకత్తా, మద్రాసు, నాగపూరు, న్యూఢిల్లీలలోని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆఫీసులలోను.
(బి) క్రింద తెలిపిన (సి), ( ) ల లోగ ఇండియాలోయితర స్థలములలోగల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

గంటల పంచాంగం

విశ్వావసు సం॥ జ్యేష్ఠ శు॥ ఏకాదశి 1959 సం॥ జూన్ 17 బుధవారం శు॥ ఏకాదశి 15-24 స్వాతి 24-53 వర్జ్యం 8-9 ల 9-37 కు. శుద్ధ ద్వాదశి జూన్ 18 గురువారం సు॥ ద్వాదశి 12-12 విశా 22-21 వర్జ్యం 5-58 ల 7-19 కు వర్జ్యం రా 1-58 ల 8-18 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొరుకరించిన పరవర యప్రియము తన మనంబున కగుం దా పొరలకు దని పేరుకువిని కరాయణము పరమదరు: పతముల కెల్లన్ (మహాభారతము)

విశ్వావసు సం॥ జ్యేష్ఠ శు॥ ఏకాదశి బుధవారం

ఉత్తరసరిహద్దు

భాషారాష్ట్రాలు ఏర్పడి రెండున్నర సంవత్సరాలు దాటిపోయింది; ఇప్పటివరకూ అల్పసంఖ్యాక భాషావర్గాల సమస్య సంతృప్తికరంగా పరిష్కారం కానే లేదు. భాషారాష్ట్రాలు ఏర్పడినతర్వాతే ఇరుగు పొరుగు రాష్ట్రాలలోవున్న ఈ భాషా వర్గాల సమస్య తీవ్రతరమైందే మోనని కూడా అనిపిస్తుంది. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘం ఈ వ్యవహారాన్ని జాగ్రతగా పరిశీలించకపోలేదు. భాషారాష్ట్రాలు ఏర్పాటైనపిమ్మట కూడా ఆయా రాష్ట్రాలలో భాషా అల్పసంఖ్యాకులు మిగిలిపోక తప్పదని వారి హక్కుల రక్షణకు తగిన చర్యలు తీసుకోవలసి వుంటుందనీ పునర్వ్యవస్థీకరణ సంఘం స్పష్టంగా సిఫార్సుచేసింది. ఈ సిఫార్సుల ఫలితంగానే రాజ్యాంగాన్ని సవరణచేయడం, ఆ సవరణను అనుసరించి 1957 జులై అఖరున రాష్ట్రపతి ఒక ప్రత్యేక కమిషనరును నియమించడం సంభవించింది. వివిధ రాష్ట్రాలలోవున్న అల్పసంఖ్యాక భాషా వర్గాలవారు తమ తమ ఫిర్యాదులను కమిషనర్‌కు అందజేసుకుంటుంటారు; వాటి మీద ఆ యా రాష్ట్ర ప్రభుత్వాలతో ఆ యన ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుతుంటారు: ఈ ఫిర్యాదులను ఉత్తర, ప్రత్యుత్తరాలను చేర్చి ఈమధ్యే కమిషనర్ తమ ప్రథమ నివేదికను రాష్ట్రపతికి సమర్పించారు. ఇంతమాత్రంచేత ఈ సమస్య పరిష్కారమవుతుందని తోచదు. ఏ భాషకు చెందిన వారైనప్పటికీ కొంత సంఖ్యాబలంలో వున్నప్పుడు తమ మాతృభాషలో విద్యాభ్యాసం చేయడానికీ, స్వేచ్ఛగా వృత్తి ఉద్యోగాలు చేసుకోడానికీ తగిన సౌకర్యాలు కలిగించినప్పుడు అసలు ఈ సమస్యే ఏర్పడదు. ఈ విధమైన సౌకర్యాలు మృగ్యమై అన్యాయాలు పెరిగినప్పుడే ఈ సమస్య ఉత్పన్నమవుతుంటుంది.

గంజాం, కొరాపుట్టిజిల్లాలలో వున్న లక్షలాది తెలుగు ప్రజలు ఒరిస్సాలో తమకెంత అన్యాయం జరుగుతున్నదీ ప్రత్యేక విజ్ఞప్తుల ద్వారా అనేకమార్లు ఆ రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తెచ్చారు. ఒరిస్సా ప్రభుత్వం దాన్ని సద్గుణాలుచేయకపోగా, పరిస్థితిని మరీ విషమింపజేస్తున్నట్లు ఇటీవలి హర్తలు తెలియజేస్తున్నవి. తెలుగువారు అధిక సంఖ్యాకులై వున్న ప్రాంతాలలో జనాభా లెక్కలనే తారుమారు చేయడానికి అక్కడ ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది. నూటికి 60 వంతులకు పైగా తెలుగువారున్న పర్లాకిమిడిలో ఆడపిల్లలకు మాతృభాషలో చదువుకునే అవకాశమే లేకపోవడం, బాలురు పాఠశాలలలో ప్రశ్నాపత్రాలను ఓఢ్రం, ఇంగ్లీషుభాషలలో మాత్రమే ఇవ్వడం విపరీతమైన పరిస్థితిగా తోచక మానదు. తమకు జరుగుతున్న అన్యాయాలను అఖిలాంధ్ర సరిహద్దుసంఘం ఈ నెల ప్రారంభంలో పర్లాకిమిడిలో సమావేశమై స్పష్టపరిచింది.

ప్రస్తుతం విశాలమైన తెలుగు ప్రాంతం ఒరిస్సా ప్రభుత్వాధీనంలో వున్నది; దీన్ని విడగొట్టి మాతృరాష్ట్రంలో చేర్చినప్పుడుగాని అక్కడి తెలుగువారికి న్యాయం జరగదు; ఈ సరిహద్దు భాషాసమస్యలు కొంతవరకైనా సంతృప్తికరంగా పరిష్కారం కావాలంటే ఇప్పుడున్న భాషా రాష్ట్రాలకు ఖండితమైన సరిహద్దుల ఏర్పాటు జరగాలి; అప్పుడే సరిహద్దు భాషావివాదాలను సాధ్యమైనంత తగ్గించడానికి వీలుంటుంది. ఆంధ్ర ఉత్తర సరిహద్దు సద్గుబాటుకు ఒరిస్సా ముఖ్యమంత్రి సుముఖంగా వున్నట్లు వార్తలు వస్తున్నవి. రాష్ట్రప్రభుత్వం దీన్ని గమనించి అవసరమైన చర్యలు తీసుకోడానికి త్వరలో ప్రయత్నించడం మంచిది.

ఆంధ్రప్రభ వ్యవహారం

రిట్‌దరఖాస్తు విచారణకు ఆంధ్రహైకోర్టు సమ్మతి

హైదరాబాదు, జూన్ 15: ఆంధ్రప్రభ దినపత్రికనుగాని మరే ఇతర పత్రికలు ఉంటే ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, సండే స్టాండర్డు పత్రికలను ప్రచురించకుండా ఆంధ్రప్రభ ప్రయివేటు లిమిటెడ్ వారిని నిరోధిస్తూ రిట్ జారీచేయించగోరుతూ శ్రీ యం. వి. శాస్త్రి పెట్టుకున్న అర్జీని ఇవ్వాళే ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తి, న్యాయమూర్తి పి. జె. రెడ్డి దాఖలు చేసుకున్నారు.

ఆంధ్రప్రభ ప్రయివేటు లిమిటెడ్ విజయవాడ వారికి హైదరాబాదు కంపెనీలరిజిస్ట్రారు ఇచ్చిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెటునురద్దుచేయాలనీ లేదా ఉపసంహరించాలనికూడా అర్జీలో కోరబడింది.

"నేను ఆంధ్రప్రభ, మద్రాసులో న్యూస్ ఎడిటరునుఆంధ్రప్రభ ప్రయివేటు లిమిటెడ్, విజయవాడ రుద్రాసులోని ఎక్స్‌ప్రెస్ న్యూస్ పేపర్సు లిమిటెడ్ నుండి పుట్టిన కంపెనీయే. పత్రికా రచయితలకు చట్టం క్రిందనూ, వేతన సంఘం సిఫార్సుల ఫలితంగా రావలసిన లాభాలు లభించకుండా చేసే ఉద్దేశ్యంతో అక్రమంగా ఏర్పడిన సంస్థ ఇది. ఈ కొత్త కంపెనికి డిక్లరేషన్ ఇవ్వటమే అశాస్త్రీయం దురుద్దేశ్యంతో ఏర్పడిన ఈ కంపెనీని అసలు హైదరాబాదులోని కంపెనీల రిజిస్ట్రారు రిజిస్టరు చేయటమే పొరపాటు" అని కూడా శ్రీశాస్త్రిఅర్జీలో తెలియజేశాడు.

ఈ అర్జీలో ఆంధ్రప్రభ ప్రయివేటు లిమిటెడ్ విజయవాడ, కంపెనీల రిజిస్ట్రారు హైదరాబాదు, జిల్లా మాజిస్ట్రేట్ కృష్ణాజిల్లా మచిలీపట్నం, ఆంధ్రప్రభ ప్రయివేటు లిమిటెడ్ ప్రింటరు పబ్లిషరు శ్రీ ఎస్. వి. స్వామి లను ప్రతివాదులుగా పేర్కొన్నారు.

కేరళలో నేర నిరోధకచట్టం

(1 వ పేజీ తరువాయి)

ఏమన్నా ఇస్తారా అని అడ్గారు, అవి యమై ఇంకా ఏమీ నిర్ణయం జరగలేదనీ, అటువంటి నిర్ణయాలు సందర్భాన్నిబట్టి, జరుగుతూ వుంటాయని ఆయన చెప్పారు.

(మున్నార్, చందనతోపు కొల్పులలో మాతులైన వారి కుటుంబాలకు ప్రభుత్వం వెయ్యి, వెయ్యి చొప్పున పరిహారం ఇచ్చి వుంది.)

ప్రధానమంత్రికి పంపిన ఆహ్వానం సంగతి ఏమైందని ప్రశ్నించగా, ఇంకా తనకు ఆయనదగ్గరనుంచి ఎటువంటి సమాధానమూ రాలేదని శ్రీ నంబూద్రిపాద్ తెలియజేశారు.

కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ సాదిక్ ఆలీ మిమ్మల్ని కలుసుకుంటానంటున్నారని చెప్పగా, "ఆయనకు అటువంటి ఉత్సాహం వుంటే, తప్పకుండా కలుసుకుంటాను" అని ముఖ్యమంత్రి సమాధానం ఇచ్చారు.

కేరళ ప్రభుత్వంలోవున్న స్వతంత్ర సభ్యుడు డా॥ వి. ఆర్. నాయర్ రాజీనామా ఇస్తున్నట్లు, అప్పుడే రాజీనామా ఉత్తరాన్ని వ్రాసి పంపినట్లు కొన్ని స్థానిక పత్రికలు వ్రాశాయి. విలేకరులు ఇది నిజమేనా అని అడిగారు. "అన్ని కథలలాగే, ఇదికూడా ఒక కథ" అని శ్రీ నంబూద్రిపాద్ చెప్పారు.

గ్రామీణులపై కొత్త పన్నులు

తృతీయ ప్రణాళికకు ద్రవ్యసేకరణ మార్గాలు:

కాంగ్రెస్ ప్రణాళికావేత్తల ఆలోచన

న్యూఢిల్లీ, జూన్ 15: తృతీయప్రణాళిక నిమిత్తం గ్రామాలనుండి అధిక ధన సేకరణకు గలమార్గాలను కాంగ్రెస్ అధిష్ఠానవర్గానికి చెందిన ప్రణాళికవేత్తలు శ్రద్ధగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. తృతీయప్రణాళిక ముగిసేనరికి గ్రామాలలో పొదుపురేటును 14% కు పెంచాలని వీరుభావిస్తున్నారు.

తృతీయ ప్రణాళికను రు 10వేల కోట్ల పెట్టుబడితో నిర్వహించాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ మొత్తం సేకరణకు గల అవకాశాలను ఉదకమండలం.పనాపేశం పరిశీలించింది. గ్రామాల నుండి అధిక ధన సేకరణకు, ఇతరవిధాలలో సేకరణకు ఈ సమావేశంలో అనేక సూచనలు చేశారు. వ్యవసాయ రంగంలోని మిగుళ్ళను ప్రభుత్వం స్వీకరించడానికి గల అవకాశాలపై ఆర్థిక శాస్త్రవేత్తలు చేసిన వాదనను ఇప్పుడు జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు.

జాతీయాదాయంలో అత్యధిక భాగం వ్యవసాయరంగానికి చెందినదే. అందువల్ల తృతీయ ప్రణాళికకు గ్రామీణులు యిచ్చే ధనాన్ని వారికి త్వరలో కొంత ఫలితం యిచ్చేటట్లు, గ్రామీణ ఆర్థిక పరిస్థితి బలపడేటట్లు వినియోగ పంచాలని కాంగ్రెస్ ప్రణాళిక ఉపసంఘం భావించినట్లు తెలిసింది. ఈ లక్ష్యసాధనకు తీసికోవలసిన చర్యలను ఇప్పుడు పరికిస్తున్నారు.

సి. డి. దేశ్‌ముఖ్ సూచన

ఈ చర్చలో మాజీ ఆర్థికమంత్రి శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ ఒక ముఖ్యమైన సూచన చేశారు. వ్యవసాయ రంగం నుండి అధిక ధనసంపాదనలో గ్రామస్థుల మానవికతత్వంవల్ల వచ్చేఅడ్డంకులను ఆయన వివరించారు. వ్యవసాయ రంగంలోని అధికోత్పత్తిని స్థానిక ప్రయోజనాల నిమిత్తం వినియోగించాలనే భావాన్ని ప్రజలలో కలిగించాలనీ, ఈ కార్యక్రమాన్ని క్రమక్రమంగా విస్తరింపజేయాలనీ ఆయన చెప్పినట్లు తెలిసింది. గ్రామీణులనుండి స్వచ్ఛందంగా యీ పెట్టుబడిని సేకరించడం వచ్చే పదేండ్లవరకూ సాధ్యంకాదు కనుక దీనిలో కనీసం కొంత భాగాన్నయినా పన్ను, లేదా సెస్సురూపంలో వసూలు చేయాలనికూడా ఆయన తెలిపారు. అయితే కొంతవరకూ పన్ను, లేదా సెస్సురూపంలో ధనాన్ని సేకరించడం కొనసాగుతుంది. మిగిలినదాని విషయంలో తమభావాన్ని పొదుపు చేసుకొంటున్నామనే భావాన్ని గ్రామస్థులకు కలగచేయాలనీ, ఈ సొమ్మును కేవలం స్థానికావసరాలకే వినియోగించాలనీ ఆయన సూచించారు. ఈ సంగతిని ప్రజలు గుర్తిస్తే, ప్రజాస్వామ్య సూత్రాలకు భంగంలేకుండా నియంత్రిత్వదశాలు సాధించే ఫలితాలను సాధించవచ్చునన్నారు.

పన్ను, లేదా సెస్సురుబదులు పెట్టుబడి నిమిత్తం పొదుపు చేయాలనే భావాన్ని ఇతరవిధానాలకన్నా సహకార సంఘాలద్వారా ప్రజలలో కలుగచేయవచ్చునని, దీనిని ప్రణాళికాకాలంలో అమలుజరిపే కార్యక్రమాల ద్వారా కలుగచేయాలనీ కూడా శ్రీ దేశ్‌ముఖ్ సూచించారు.

కొత్తపన్నుల విధింపు

గ్రామస్థులపై విరళమైన పన్నులను విధించవచ్చునో కూడా వీరు పరిశీలించారు. భూమి శిస్తులపై సర్చార్జీ విధించాలని యీ సంఘంలోని వారంతా అంగీకరించినట్లు కనిపిస్తోంది. వ్యవసాయ వస్తువుల ధరలు, రైతుల ఆదాయాలు పెరిగినా, భూమిశిస్తును చాలకాలంనుంచి పెంచలేదనే వాదాన్ని వీరు అంగీకరిస్తున్నారు.

"నూతన గ్రామీణ ఉద్యమాన్ని" లేవదీయాలని కొంతమంది సూచించారు. వీరిలో కేంద్ర ప్రణాళికశాఖ ఉపమంత్రి శ్రీ యస్. యన్. మిశ్రా కూడా ఉన్నారు. ఈ ఉద్యమం ప్రకారం గ్రామాలలో మంచినీరు, ప్రాథమికవిద్య, ప్రాథమిక వైద్యం ఏర్పాటుచేస్తారు. ఈ పథకాన్ని అమలు చేయడానికి గ్రామస్థులు "నూతన గ్రామీణ పైసను"ను చెల్లించవలసి ఉంటుంది. ఇందువల్ల తమనుండి తీసుకునే ధనంలో కొంతభాగాన్ని తమ తక్షణ పనులకు వినియోగిస్తున్నారనేభావం ప్రజలలో కలుగుతుంది. దీనినిమిత్తం భూమిశిస్తును నాలుగో వంతు పెంచితే, ఐదేండ్లలో అదనంగా రు. 150 కోట్లవరకూ ఆదాయం వస్తుందని అంచనా వేశారు.

ప్రతి గ్రామీణ కుటుంబంపైనా "కార్మికపన్ను"ను విధించాలని కూడా సూచించారు. దీనిప్రకారం ప్రతి కుటుంబమూ సంవత్సరంలో 12 రోజుల కూలీని పన్నుగా చెల్లించవలసి ఉంటుంది. పనులు మందకొడిగా ఉండే కాలంలో యీ పన్ను విధించాలనీ, పని, లేదా నగదు, లేదా ధాన్యం రూపంలో యీ పన్నును చెల్లించే అవకాశాన్ని యివ్వాలనికూడా వీరు సూచించారు. ఈ పన్నును అరుకోట్ల కుటుంబాలు చెల్లించవలసి ఉంటుందనీ దీనివల్ల పాలీనారు 70 కోట్లు ఆదాయం వస్తుందనీ అంచనా వేశారు. ఒక కార్మికుడు రోజుకు ఒకరూపాయి విలువగల పనిచేస్తున్నాడనే ప్రాతిపదికపై యీ అంచనా వేశారు.

గ్రామాలలో ఏదోఒక రూపంలో నిర్బంధ పొదుపువిధానాన్ని అమలు చేయాలని అస్సాం అభివృద్ధిశాఖామంత్రి శ్రీ కె. పి. త్రివాతి సూచించినట్లు తెలిసింది. దీనిని భూమిశిస్తు సర్చార్జీ నుండీ కమతాల ప్రాతిపదికపై చెల్లించే భీమా ప్రీమియంలనుండి వసూలు చేయవచ్చునన్నారు. కనీసం రు 500 లకు 30 సంవత్సరాలపాటు జీవితభీమా పథకం ఉంటే, ఎకరానికి పాలీనా నాలుగు రూపాయల వంతున చెల్లించవలసి ఉంటుందని ఆయన లెక్కకట్టారు. సహకార సంఘాల పెట్టుబడినిమిత్తం ఎకరానికి మరో రూపాయవంతున వసూలు చేయవచ్చు. ప్రస్తుతం దేశంలో సాగుఅయ్యే భూమి 30 కోట్ల 90లక్షల ఎకరాలుఉంది. దీనినుండి రెండున్నర ఎకరాలుగల కమతాలను మినహాయిస్తే పాలీనా రు 145 కోట్లు పొదుపుకావలసి వస్తుందని అంచనా వేశారు.

ఈ సూచనల నన్నిటినీ పరిశీలించి తృతీయ ప్రణాళికను స్వీకరించగలిగితే ధనాన్ని గురించి ఆరునెలలలోపు స్థూలంగా ఒక నిర్ణయానికి వస్తారని తెలుస్తోంది.

పనినిబట్టి వేతనం: ఉత్పత్తిపెంచేమార్గం

పఠాంతయారీకి రష్యన్ నిపుణుల సహాయం

న్యూఢిల్లీ, జూన్ 15: ప్రభుత్వ రంగంలో ఉత్పత్తిని పెంపొందించటానికి ప్రోత్సాహకరంగా, పనినిబట్టి డబ్బు చెల్లించే ప్రతిపాదనకు రూపొందించే నిమిత్తం, వివిధ పరిశ్రమలకు చెందిన మర్మరు నిపుణులను పంపాలన్న భారతి ప్రభుత్వ అభ్యర్థనను సోవియట్ యూనియన్ ఆమోదించినట్లు తెలుస్తున్నది.

ఈ పద్ధతి సోవియట్ యూనియన్‌లో బాగా అమల్లో ఉన్నదనీ, దీనివల్ల అక్కడ మంచి ఫలితాలు గూడా కలిగాయనీ తెలియవచ్చింది. భారతి పరిస్థితులకు అనుగుణమైన యీ పద్ధతులవల్ల, దేశంలో ఉత్పత్తి నాణ్యము మాత్రమే పెరగటం కాకుండా, అధికోత్పత్తికి గూడా యిది దారి తీస్తుందని భావిస్తున్నారు.

భారత్‌లో జనతా కారు తయారి

బొంబాయి, జూన్ 15: భారత దేశంలో 'ప్రజల కారును' క్రమంగా తయారుచేయటానికి తగు పథకాలను, నమూనాలను జెకోస్లావేకియా సమర్పించవచ్చునని భావిస్తున్నారు.

తమ దేశం, ఒక చిన్నరకం కారును తయారుచేస్తున్నదనీ, భారతదేశంలో గూడా దీనిని తయారు చేయటానికి వీలుంటుందనే తాను భావిస్తున్నాననీ, యిక్కడి జెకోస్లావేకియా ఉక్కు పరిశ్రమ ప్రతినిధి ఒకరు చెప్పారు. ఈ కారును సుమారు 7 వేల రూపాయలకు అమ్మవచ్చునన్నారు.

పంచదారను తయారు చేసే యంత్ర పరిశ్రమను నెలకొల్పటానికి, జెకోస్లావేకియా, భారతదేశానికి సహాయం చేస్తున్నది. భారతి దేశంలో తయారౌతున్న మూడవ పంచదార ఉత్పత్తి యంత్రాగారంలో, నూటికి 45వంతులు జెకోస్లావేకి యంత్రాలు ఉంటవి.

రెండుచోట్ల 36 తడవలు కాల్పులు

(1 వ పేజీ తరువాయి)

20 మంది రిజర్వుపోలీసులను వెంటపెట్టుకొని వుల్లువిల కెళ్ళారు. వారు అక్కడికి చేరుకునే సరికి మధ్యాహ్నం 12-30 అయింది. నిరంతరా స్కూలు ప్రాంతంలోకి చేరుకుంటూ వుండగా, అక్కడ వారికి పెద్దజన సమూహం కన్పించింది.

పోలీసుబృందం బండిలోంచి దిగగానే, అక్కడ చేరిన దాదాపు 10 వేల మంది జనం వారిని చుట్టుముట్టి, వారిపై రాళ్ళువిసిరారు. సబ్ ఇన్‌స్పెక్టర్ పై మేల్జట్రీటుకు, 5 గురు పోలీసులకు దెబ్బలు తగిలాయి, పోలీసులు కాల్పులు సాగిస్తామని హెచ్చరించారు. అక్కడ చేరిన సమూహ ఆమాట విన్పించుకోలేదు. రాళ్లు విసరడం మానలేదు. అప్పుడు ఆత్మరక్షణకోసం పోలీసులు కాల్పులు సాగించారు. ఇట్లా 20 రౌండ్లుకాల్చినప్పనేగాని జనం వెనక్కుతిరగలేదు.

అక్కడినుంచి వస్తున్నవారలవల్ల, పోలీసులు కదలిపోయే వేళకు 2 శవాలు కన్పించినట్లు తెలుస్తున్నది. ఎంతమంది క్షతగాత్రులయింది తెలియడం లేదు.

తిరిగి వస్తూవుంటే, దారిలో చెట్లు కొట్టబడి, రోడ్డుకు అడ్డంగా వేసి వుండటం, పోలీసులు గమనించారు. అంటే పోలీసులు తిరిగిపోయేందుకు వీలులేకుండా ఈ పని జరిగిందని తేటతెల్లం అవుతూనే వుంది. పోలీసులు ఆ రోడ్డు అడ్డంకులను తొలగించుకొని, చేయత్నించకోరాకు వచ్చేశారు.

అక్కడినుంచి ఈ కాల్పులు మొదలయిన వాటినిగూర్చిన వార్తలు అందిగానే, త్రివేంద్రం నుంచి డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు, (రూరల్) ఫస్ట్‌క్లాస్ మేజస్ట్రేటు (ఎగ్జిక్యూటివ్) పుల్లువిలకు బయలు దేరి వెళ్లారు. నంట పోలీసు ఘాటునుగూడా పెట్టుకు వెళ్ళారు. అప్పటికి జనం చెదిరిపోతూ వున్నారు. ఆ తర్వాతి పోలీసు సూపరింటెండెంటు, కలెక్టరు గూడా పుల్లువిలకు బయలుదేరి వెళ్ళారు.

"జూన్ 15 తేదీనాడే తిరిగి ఇంకోసారి త్రివేంద్రం జిల్లాలో కాల్పులు సాగించవలసిన అవసరం కల్గింది. ఈ కాల్పులు త్రివేంద్రం సివార్లలోవున్న కొంచువేలి గ్రామంలో జరిగాయి. ఇక్కడ మాధవపురం ప్రైమరీ సూలాలు వుంది. దీన్ని కొమ్మా ఒక హెడ్ కాన్‌స్టేబులు, 6 గురు మామూలు కాన్‌స్టేబులు వున్నారు. ఈ స్కూలును ఇవ్వాళ్ళే తెరవాలి. రోజంతా బడి బాగానే సాగింది. అయితే సాయంత్రం 3-45 గంటల వేళకు, అక్కడి ఆందోళన వారులు హెడ్ కాన్‌స్టేబుల్ ను చుట్టుముటి పటుకుకొంటారు. ఈ సంగతి తెలియగానే త్రివేంద్రం సర్కిల్ ఇన్‌స్పెక్టరు, కొంతమంది రిజర్వు పోలీసులను వెంటబెట్టుకొని, కుంచువేలికి వెళ్ళారు. వీరిని గూడా అక్కడి ఆందోళకులు చుట్టుముట్టారు. ఈ విషయం తెలియగానే డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు (సిటీ) మరి కొంతమంది రిజర్వు పోలీసులను వెంటబెట్టుకు వెళ్ళారు.

ఇది ఇట్లా జరుగుతూ వుండగా రోమన్ కాథలిక్ చర్చిగంటలు మ్రోగడం మొదలు పెట్టాయి. ఇది ప్రజలకు హెచ్చరిక వంటిది. దానితో అక్కడి జనం పోలీసులపై రాళ్ళు, సోడాబుడ్లు, ఇంకా ఇతర సామానులు విసరడం మొదలు పెట్టారు. పోలీసులలో ముగ్గురికి అంగుళపల్ల దెబ్బలు తగిలాయి. జనాన్ని తొలగిపోవలసిందిగా పోలీసులు హెచ్చరించారు. కాని అక్కడి మూకలు వినలేదు. పేటు రగిలిపోయారు. పోలీసులు ఆత్మరక్షణార్థం కాల్పులు సాగించారు. ఆ తర్వాత జనం కదిలి పోయింది.

కాల్పుల తర్వాత మూడు శవాలు కన్పించాయి. 5 గురుకు దెబ్బలు తగిలగా, వారిని పోలీసులే ఆస్పత్రిలో చేర్చారు.

పరిస్థితి అదుపులోకి వచ్చింది.

పుల్లువిల ఉదంతాన్ని గురించి శ్రీ కుంజుకృష్ణ నాడార్ అనే ఆయన ఇంకో విధంగా చెబుతున్నాడు. ఈయన కాంగ్రెస్ వాది. అక్కడ జరిగిన దాన్ని తన కళ్ళతో చూశానంటున్నారు. ఈయన చెబుతున్న కథ ఇది: ఈ కాల్పులు అనవసరంగా, నిష్కారణంగా జరిగాయి. పుల్లువిలలో ఊరేగింపు జరిగింది. అందులో పాల్గొన్నవారి సంఖ్య షుమారు 3 వేలు మాత్రం వుంటుంది. అక్కడి స్కూలుముందు ఈ జనం ఊరేగింపు సాగించింది. పోలీసులు వచ్చేసరికి, ఈ ఊరేగింపు జరగడం, జనం ఇంటి ముఖం పట్టడం గూడా ప్రారంభమైంది. అట్లా ఇళ్ళకు పోతున్న జనంపై పోలీసుల కాల్పులు మొదలు పెట్టారు. కాలుస్తామని హెచ్చరిక ఏమీలేదు. లారీఛార్జిగూడా లేదు. ఈ కాల్పులకు ఫలితంగా దనిపోయిన వారిలో ఒకడు సుమారు వృద్ధుడు; క్షతగాత్రులలో ఒక స్త్రీ గూడా వుంది.

కేరళ కాంగ్రెస్ కార్యదర్శి ప్రకటన

కోళువేలి కాల్పులను గురించి కేరళ కాంగ్రెస్ సంఘం వాయ్యదర్శి శ్రీ ఎం. కే. మునాఫా ఇట్లా ప్రకటిస్తున్నారు. "ఇక్కడే స్కూలు ముందు పికెటింగు చేసి జనం నల్లిపోతూ వున్నప్పుడు ఈ కాల్పులు జరిగాయి. ఈ కాల్పులు నిష్కారణంగా జరిగాయి.

అంకామాలీ కాల్పులలో క్షతగాత్రులలో ఒకడు ఆస్పత్రిలో మరణించాడు. దీనితో అక్కడి కాల్పులవల్ల 6 గురు దనిపోయినట్లయింగని అధికారులు ప్రకటించారు.

ఈ అంకామాలీ కాల్పులను గురించి నిష్పాక్షికమైన బహిరంగ విచారణ జరిపించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ కేరళ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ శంకర్ ఒకప్రకటన చేశారు. జూన్ 17 న అంకామాలీ దినాన్ని జరపవలసిందిగా కమ్యూనిస్టేతర రాజకీయ పక్షాలను ఆయన కోరారు. రాష్ట్రంలో కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని తొలగించేందుకు తాము ప్రారంభించిన ఉద్యమం సాగుతూనే వుంటుందని గూడా శ్రీ శంకర్ అన్నారు.

అలెప్పీ జిల్లాలో ష్పెర్లాయ్ అనే చోట ఒకకుమ్మరి ఇంట్లో కత్తి కర్రలు దాదాపు ఒక పద్నాలుగుదాకా, పోలీసులకు చిక్కాయి. ఈ సందర్భంలో పోలీసులు ముగ్గురిని అరెస్టుచేశారు.

ఉద్యమ నాయకులకు నంబూదిపాద్ విజ్ఞప్తి

కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ స్కూలు మూతి ఉద్యమం నాయకులకు మరోసారి ఈ విధంగా విజ్ఞప్తిచేశారు: మీ పాఠశాలలు మీరు మూసుకోండి; అంతేగాని, తెరుస్తున్న పాఠశాలలను మాత్రం ఇబ్బందులు పెట్టకండి. ఈ పాఠశాలలను కొన్ని కొన్నిచోట్ల తెరవకపోవడంవల్ల విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, సంరక్షకులకు కొంచెం కోపాటుగా వుంటుంది. వారిని కొంత ఓర్పు వహించవలసిందిగా నేను కోరుతున్నాను. స్కూలు మేనేజర్లను గురించి విద్యార్థులుగాని, వారి తల్లిదండ్రులుగాని, ఈ సంరక్షకులుగాని ఏమి చేసినా, ప్రభుత్వానికి, ప్రజలకు కష్టమైన పరిస్థితి ఏర్పడుతుంది. అందువల్ల వారిని ప్రదర్శనలకు దిగవద్దని, మేనేజర్లమీద ఒత్తిడి తెచ్చే ఇతర పద్ధతులకు పూనికి వహించవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను."

ముఖ్యమంత్రి ఈ ప్రకటన తర్వాతనే పుల్లువిల, కొచువేలి కాల్పులు జరిగాయి.

పాఠశాల మూసివేత ఉద్యమం

ఇక పాఠశాలల మూతి ఉద్యమాన్ని గూర్చి వస్తున్నవార్తలు ఒక్కో విధంగా వుంటాయి లేదు. తిరువనంతపురం జిల్లాలో కేథలిక్కుల చేతుల్లో వున్న 120 స్కూళ్ళను మూతిపడే వున్నాయని విద్యాచట్టం వ్యతిరేకోద్యమం వాళ్లు అంటున్నారు. కాని ప్రభుత్వం లెక్కనుబట్టి ఈ జిల్లాలో 44 పాఠశాలలు మాత్రమే మూతపడివున్నాయి. తిక్కిన అన్ని పాఠశాలలు బాగా పనిచేస్తున్నాయి. తిరువనంతపురం జిల్లాలో 725 పాఠశాలలు వున్నాయి. ఇందులో 122 ప్రైవేటు పాఠశాలలు.

తిరువనంతపురంలో సెంట్ జోసఫ్స్ హైస్కూలు దగ్గర స్కూలులోకి పోతున్నవారికి, పోవద్దని అడ్డగించేవారికి సంఘర్షణ జరిగి, అందులో 15 మంది క్షతగాత్రులయినారు. ఇంతకీ ఈ స్కూలు ప్రారంభంకాలేదు. స్కూలు చుట్టుపక్కల కొండల్లో రాళ్ళు కుప్పలతో నిండివున్నాయి.

450 మంది అరెస్టు

ప్రతిపక్షాలు, ఇంకా ఇతరులు కలిసి సాగిస్తున్న ప్రత్యక్షచర్య సందర్భంలో నిన్న కేరళలో 450 అరెస్టులు జరిగాయి. త్రివేంద్రం జిల్లాలో వేపంగి పెలవులు తర్వాతి స్కూళ్ళు తెరిచి తెరిచారు. మలబారు జిల్లాలో మొన్న గురువారంనుంచీ బడులు పనిచేస్తున్నాయి. క్రైస్తవులు అధికంగావున్న మధ్య కేరళలోని 5 జిల్లాలోను ఇంకా పాఠశాలలు తెరవలేదు. ప్రభుత్వం తెరిచే తేదీని వాయిదా వేసింది.

కేరళ కాంగ్రెస్‌వారితో చర్చలకు సాదిక్ ఆలీ ధేబర్ లనియామకం

పరిస్థితి రోజురోజూ పాడవుతోందని కాంగ్రెస్ అధ్యక్షురాలి ప్రకటన

తిరువనంతపురం, జూన్ 16: కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ సాదిక్ ఆలీ నేడు ఇక్కడికి దిగారు. విమానాశ్రయంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ "కేరళ పరిస్థితినిగూర్చి వస్తునిష్ఠంగా పరిశీలించడానికి వచ్చాను" అన్నారు.

ఆయన ఇంకా ఇట్లా అన్నారు: కేరళపరిస్థితి తీవ్రంగా వున్నదని అంతా అంగీకరిస్తూనే వున్నారు. ఇక్కడ జరుగుతున్న సంఘటనలను చూచి అంతా ఆందోళన చెందుతూనే వున్నారు. అయినా, ముందు ఇక్కడ పరిస్థితులన్నీ ఏమిటో సాకల్యంగా తెలుసుకొనిగాని, నేను ఏమీ మాట్లాడను. అవసరం అని తోస్తే నేను శ్రీ నంబూద్రిపాద్‌ను, గవర్నరునుగూడా కలుసుకొని మాట్లాడతాను."

కేరళ, ఎల్లుండోగాని, మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ధేబర్ గూడా తిరువనంతపురానికి రానున్నారు.

ప్రధానమంత్రి, కేంద్రమంత్రి, కాంగ్రెస్ అధ్యక్షురాలు కలిసి కూర్చుని బాగా చర్చించనిమీదటనే, వీరిని కేరళకు పంపాలన్న నిర్ణయం జరిగింది.

శ్రీ ధేబర్ ప్రస్తుతం ఇందూరులో వున్నారు. రేపు సాయంత్రానికి ఢిల్లీకి తిరిగివస్తారు.

ఇందిరాగాంధీ ప్రకటన

ఈలోగా కేరళ వ్యవహారాన్ని గురించి శ్రీమతి గాంధీ ఒక ప్రకటన చేశారు. కేరళ కాంగ్రెస్ వారులను శాంతి చెయ్యవలసిందిగా కోరినట్లు చెప్పారు.

ఒక్క తిరువనంతపురం నగరంలో నిన్న 164 మంది అరెస్టు అయినారు. త్రివేంద్రం శివార్లలోవున్న కేథలిక్కు పాఠశాలలుమాత్రం మూసివున్నాయి.

క్విలాన్ జిల్లాలో 67 గురిని అరెస్టు చేశారు. ఇందులో 16 అరెస్టులు క్విలాన్ పట్టణంలో జరిగాయి.

క్విలాన్ జిల్లాలో పారిపల్లి అనే గ్రామంలో కల్లుపాకకు ఎవరో నిప్పుఅంటించారు. ప్రమాదంజరక్కముందేఅక్కడి వారు నిప్పు

ప్రకటన

ఇందుమూలముగా తెలియపరచునదేమనగా ఇటీవలి మేము ఉపయోగించు మండెల కలరేసు టీడీ బ్రేకు మాగ్నెట్టును సందర్భవశాత్తు మార్చవలసి యున్నది. అంగుళేతి వ్యాపారస్థులందరు మా కలరేసు టీడీల రాపర్లు, లేబిళ్లు అట్టరాపర్లు లేబిళ్లు కలిగిన తెరిచిన పాకెట్లు కొనితీసుకుని ప్రయోగము చేయుగోరుదు. అట్లేనిని రాపర్లు, లేబిళ్లు, పాకెట్లు వగయిరా యేవరియిచ్చినైన యుండినయెడల మాకుగాని, మా రెప్రజెంటేటివులకు గాని ఈ నెల 22-వ తేదీలోపల వాపసు చేయుమని ప్రార్థన.

ఇట్లు, తమ విధేయులు,
మెస్సర్స్ సయ్యద్ హనీబుల్లా,
'కలరేసు' టీడీలు తయారు చేయువారు

పో. బా. నెం. 1176.
మద్రాసు-21.

టెండరు నోటీసు

పశ్చిమ గోదావరిజిల్లా, పెనుగొండ పంచాయతీకి 1959-60 సం॥ రం నకు కావలసిన స్టేషనరీ సామానులు సప్లయిచేయుటకు పంచాయతీ ఆఫీసులో 27-6-59 తేది శనివారం సాయంత్రం 4 గం॥ల వరకు సీలు వేయబడిన కెంపెర్లు తీసుకొనబడును. వివరములు, షరతులు ఆఫీసు పనిచేయుకాలమందు తెలిసికొనవచ్చును.

వరుస నెం.	వివరములు	ధరావతు సొమ్ము
1.	1959-60 సం॥రం నకు స్టేషనరీ సామానులు	రు. 50/-

పంచాయతీ ఆఫీసు
పెనుగొండ, 10-6-59

(సం) కె. నాగేశ్వరరావు,
కార్య నిర్వాహకోద్యోగి.

సెపనల్ ఫైర్ సర్వీసు కాలేజి, నాగపూరు

1959 జూలై 6-వ తేదీనుండి యీ కాలేజీచె నడుపబడు ఫైర్-ఫైటింగ్ అండ్ ఫైర్-ప్రివెన్షన్ ప్రత్యేక కోర్సులో చేరుటకు పారిశ్రామిక సంస్థలలోని రక్షణ విబ్బందినుండి నిర్ణీతఫారములో దరఖాస్తులు (కాలేజినుండి పొందవచ్చును) కోరబడుచున్నవి. పెద్ద పారిశ్రామిక సంస్థలలోని సూపర్ వైజర్లు, సీనియర్ ఫోర్ మెన్, పర్సనల్ ఆఫీసర్లు, సేఫ్టీ ఆఫీసర్లు, సెక్యూరిటీ ఆఫీసర్లు వెల్ ఫేర్ ఆఫీసర్లు వగైరాలవంటి సీనియర్ ఆఫీసర్లు కోసము ఈ కోర్సు ఉద్దేశింపబడినది.

కోర్సు కాలపరిమితి : ఆరు వారములు. ఇందులో కోర్సు పూర్తిఅయిన తర్వాత ఒక పెద్దపారిశ్రామికనగరానికి చేసే 4,5 దినాల ప్రయాణంకూడా చేరివుండును.

అర్హతలు: కనీసము మెట్రిక్యులేట్సుగా గాని లేక అంతకు సమానమైన అర్హతలు గాని కలిగి, ఇంగ్లీషు వ్రాయుటకు మాట్లాడుటకు గుంచి అనుభవముండాలి.

ఇతర విధముల అర్హులని తోచినచో అట్టి అభ్యర్థుల విషయములో కొన్ని నిబంధనలను భారత ప్రభుత్వము సడలింపవచ్చును. ఎన్నుకొనబడిన అభ్యర్థులు కాలేజికి అనుబంధముగానుండే హాస్టలులో నివసింపవలెను. ప్రయాణ ఖర్చులు, ట్యూషన్ ఫీజు, హాస్టలువారందు భోజన నివాసములకు అభ్యర్థులే చెల్లించవలెను. "కమాండెంట్, నేషనల్ ఫైర్ సర్వీసు కాలేజి, నాగపూరు" వారినుండి యీ కోర్సు వివరములు తెలుపు దరఖాస్తు ఫారములు లభించును. భర్తీ చేసిన దరఖాస్తులు 1959 జూలై 25-వ తేదీ నాటికి చేరవలెను.

DA-624 (4)

మీ పిల్లలు బలముగా నుండుటకు తియ్యని టానిక్

జిప్లా

బాలామృతం మరియు గ్రేప్ వాటర్

RISING SUN BRAND

ఉదయించు సూర్యుని మార్కు మైదా, సోజి.

ప్రకటన

ఉదయించు సూర్యునిమార్కుతో విక్రయింపబడు మాసరకు ప్రజలలో పొందిన పేరుప్రఖ్యాతులను గమనించి, కొందరు అవినీతిపరులు, మా ఖాళీ గోనెసంచులలో నఖిలీ నాశికరకం సరకు నింపి విక్రయించుచున్నట్లు మా నోటీసుకు వచ్చినది.

ఇట్టి నిజాయితీలేని వ్యక్తులపై తగిన చర్యతీసికొనుటకై, మా ఖాతాదార్లు, తమకు నఖిలీ సరకు కనుబడిన వెంటనే మాకు తెలుపవలసినదిగా కోరుచున్నాము.

మరియు నిజమైన సరకునే కొనునట్లు మా ఖాతాదార్లు తగుజాగ్రత్త తీసికొనగోరుచున్నాము.

ఫోన్ : 31241, 31242, 31243, 4165
తంతి : MATHOORAN

సెంచరీ ఫ్లోర్ మిల్స్ లిమిటెడ్,
221, గోవిందప్పనాయకన్ వీధి,
పోస్టుబాక్సు నెం. 1558, మద్రాసు -1.

GOODYEAR

క్రొత్తరకములైన ట్రాక్షన్ హై-మైలర్

గుడ్‌ఈయర్

'స్వతంత్రపార్టీని గురించి ఆందోళన అనవసరం'

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని అభిప్రాయం:

జిలాసంఘాలపటిష్టతకు కార్యవర్గం ఏర్పాట్లు

హైదరాబాదు, జూన్ 15 : జిల్లాలలోని ప్రతిమండల కాంగ్రెసు సంఘము ప్రాథమిక సభ్యుల జాబితాలను సక్రమంగా తయారుచేసింది లేనిదీ, మండలి, జిల్లా, ప్రదేశ్ సంఘాల అధికారం క్రింద ఉన్న ప్రాంతాలను సక్రమంగా నిర్ణయించింది, లేనిది పరిశీలించి, నివేదించడానికి ప్రతినిధులను పంపాలని ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం నిన్న తీర్మానించింది.

కార్యవర్గ సమావేశానికి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి. పుల్లారెడ్డి అధ్యక్షతన వహించారు. మొత్తం 25 మంది కార్యవర్గ సభ్యులలో ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డితో సహా 20 మంది సమావేశానికి హాజరయ్యారు. మంత్రులు శ్రీయుతులు కె. బ్రహ్మానందరెడ్డి, కె. వి. రంగారెడ్డి, పి. తిమ్మారెడ్డి, ఎస్. బి. పి. పట్టాభి రామారావు, మొహమ్మదీ నవాజ్, జె. వి. నరసింగరావు, తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ కె. అచ్యుతరెడ్డి, పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎన్. సదోత్తమ రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చారు.

శ్రీ పిడికిలి రంగారెడ్డి ప్రస్తుత రాజకీయ పరిస్థితిని సమీక్షిస్తూ ఇలా అన్నారు: "నాగపూరు కాంగ్రెసు తీర్మానాన్ని అనసరించి, వ్యవసాయదారులలో ఏర్పాటు చేయవలసిన సేవా సహకార సంఘాల స్వరూపాన్ని గూర్చి, భూమ్మీద మెట్టులలో జరిగిన ప్రదేశ్ కాంగ్రెసు రాజకీయ మహాసభి ఆమోదించిన పద్ధతులలో ఈ సంఘాలను నెలకొల్పడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలను గూర్చి, జంట నగరాలలో నిరుద్యోగ సమస్యను ఎగుర్కొనేందుకు అమలు చేయవలసిన చర్యలనుగూర్చి ప్రదేశ్ కాంగ్రెసు పరిశీలించవలసి ఉంది. ప్రదేశ్ కాంగ్రెసు కార్యక్రమాల అమలుకు ధనం చాలా ముఖ్యం. అంగువల్ల ప్రతి కాంగ్రెసు కార్యకర్త సంస్థకోసం నిధి వసూలు చేయడం విధిగా భావించాలి."

నూతనంగా ఏర్పడిన స్వతంత్రపార్టీ నిగూర్చి ప్రస్తావించి, తాము విషయాన్ని అంత శ్రద్ధగా పట్టించుకోవటం లేదని శ్రీ రంగారెడ్డి అన్నారు. ఇలాంటి కొత్తపార్టీలు పలవడం మామూలు అయిపోయిందనీ, విభిన్న దృక్పథాలు కల రాజకీయవాదులు ఈ పార్టీలో చేరడం తమకు ఆశ్చర్యాన్ని కలిగించిందనీ చెప్పారు. ఈ పార్టీ నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారి రాజకీయరంగంలో ఆరితేరిన ప్రముఖుడే అయినప్పటికీ, పార్టీ కార్యక్రమం, ఆశయాలు ఏమిటో తెలుసుకోకుండా కొందరు పెద్దలు ఎంగుకు దీనిని బలపరుస్తున్నారో తనకు తెలియటం లేదన్నారు. ఆంధ్రదేశంలో ఈ కొత్తపార్టీ బలపడలేదని తాము విశ్వసిస్తున్నామనీ, అందువల్ల "మన కార్యక్రమాలను మనం అమలుచేసుకుంటూ, ఈ పార్టీ నిగూర్చి ఆందోళన చెంద నవసరంలేదని" భావిస్తున్నామనీ అన్నారు.

ఏ జిల్లా కాంగ్రెసు సంఘాలు తమ విధులను సక్రమంగా నిర్వహించలేకపోయినా యో వాటిని రద్దుచేసి తత్కాలిక సంఘాలను నియమించాలని సమావేశం అభిప్రాయపడింది. ఆయా జిల్లాసంఘాలు ఏవిధంగా పని చేస్తున్నాయో పరిశీలించి నెలాఖరులోగా నివేదికలు సమర్పించాలని కోరుతూ, దిగువసభ్యులను నియమించింది: చిత్తూరు, అనంతపురం శ్రీ పి. వి. దచారి; కడప, కర్నూలు శ్రీ కె. విజయభాస్కరరెడ్డి; నెల్లూరు, గుంటూరు-శ్రీ ఎ. వెంకట్రామయ్య; ఉభయగోదావరి, కృష్ణాజిల్లాలు-శ్రీ ఎం. వి. కృష్ణారావు; శ్రీకాకుళం, విశాఖపట్టణం శ్రీ పి. వెంకటరావు; ఖమ్మం మెట్టు, వరంగల్లు-శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి; నల్లగొండ, మహబూబ్ నగర్-శ్రీ కొండాలక్ష్మణ్; జంటనగరాలు, హైదరాబాదు జిల్లా-శ్రీ పి. వి. నరసింగరావు; మెదక్, నిజామాబాద్-శ్రీ కె. నీలయ్యాదవ్; కరీంనగర్, ఆదిలాబాదు శ్రీ ఎన్. సదోత్తమరెడ్డి.

కొన్ని జిల్లాలలో జిల్లా కాంగ్రెసు సంఘాలు సక్రమంగా పనిచేయటం లేదనీ, ఇలాంటి సంఘాలను రద్దుచేసి, తాత్కాలిక సంఘాలను నియమించటం పరిపాటిగా తోచిందనీ శ్రీ రంగారెడ్డి ప్రతికాంగ్రెసు ప్రతినిధులతో అన్నారు. ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గసభ్యులు ఇప్పుడు జరుగుతున్న లోకసభల్లో, పార్లమెంట్ ఎన్నికల సందర్భంలో వచ్చే ఫిర్యాదులు తగ్గుతాయనికూడా ఆయన తెల్పారు.

ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల అధికారి, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునితో సంప్రదించి జిల్లా కాంగ్రెసు ఎన్నికల అధికారులను నియమించవచ్చునని సమావేశం నిర్ణయించింది. ఎన్నికల అధికారులుగా నియమించడానికి కొందరి పేర్లను సూచించవలసిందిగా ఇదివరకే జిల్లా కాంగ్రెసు సంఘాలకు వ్రాయడం జరిగింది కాబట్టి, ఈ నెలాఖరుకు ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల అధికారి ఈ నియామకాలకు సంబంధించిన తుది నిర్ణయాలు చేయవచ్చును.

దిగువ సంస్థలు తమ ప్రతినిధులను ప్రదేశ్ కాంగ్రెసుకు పంపేందుకు అనుమతించవలసిందిగా అఖిలభారత కాంగ్రెసు సంఘానికి విజ్ఞప్తి చెయ్యాలని, సమావేశం తీర్మానించింది : సేవాదళం, ప్రదేశ్ యువజన కాంగ్రెసు, ప్రదేశ్ మహిళాశాఖ, హైదరాబాదు కేంద్ర సహకార సంఘం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకార బ్యాంకు, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ, ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడెమీ, ఆంధ్రప్రదేశ్ నిర్మాణ కార్యకర్తల సంఘం, ఆంధ్రప్రదేశ్ దళితవర్గ సంఘం, ఆంధ్ర విభజన సేవాసంఘం, ఆంధ్ర చేనేత పారిశ్రామికుల సంఘం, జాతీయ కార్మిక సంఘాల కాంగ్రెసు ఆంధ్ర విభాగం, ఆంధ్రప్రదేశ్ రైతు కాంగ్రెసు సంఘం, ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ సంఘం, భారతీయ దళిత జాతుల సమితి.

పారిశ్రామిక వసూళ్లు

పారిశ్రామిక వసూళ్లకు ఒక విధానాన్ని అమలు చెయ్యాలని కార్యవర్గం నిర్ణయించింది. ఈ పథకాన్ని అనుసరించి ప్రతి కార్యకర్త స్వయంగా కొంత డబ్బు మరి కొంత ఇతరుల వద్ద వసూలు చెయ్యవలసి ఉంటుంది. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని సంతకంతో రు. 100, 50, 10, 5, 1 విలువల కూపన్లు కార్యకర్తలకు ఇచ్చి, వాటివల్ల వసూలయ్యే డబ్బును తెక్కచేసే బాధ్యతవారికే అప్పగించాలని సమావేశం నిశ్చయించింది. హోదాలనుబట్టి ఆయా కార్యకర్తలు దిగువ సూచించిన మొత్తాలను వసూలు చేయాలి: మంత్రి-రు 3000; లోక్‌సభ లేక రాజ్యసభ సభ్యుడు-రు 500; శాసనసభ లేక శాసనమండలి సభ్యుడు-రు 200; ప్రదేశ్ కాంగ్రెసు సభ్యుడు-రు 100; జిల్లా తాలూకా సంఘాల అధ్యక్షులు-రు 100 నిధి వసూళ్ళు సెప్టెంబరు మాసాంతానికి పూర్తి కావాలి. వివిధ హోదాలలో ఉన్న కాంగ్రెసు కార్యకర్తలకు నెలఖరులోగా కూపన్‌లు పంపుతారనీ, నిధి వసూలుకు వచ్చే నెల రాష్ట్రమంతటా ప్రత్యేక కృషి జరుగుతుందనీ శ్రీ రంగారెడ్డి తెల్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేయదలిచిన తృతీయ ప్రణాళికను పరిశీలించి, ప్రభుత్వానికి, ప్రణాళికా సంఘానికి తగు సూచనలు చేయడానికి కార్యవర్గం దిగువ సభ్యులతో ఉప సంఘాన్ని నియమించింది: శ్రీయుతులు రామేశ్వరరావు, ఎన్. సదోత్తమరెడ్డి, పి. వి. నరసింహారావు, పి. వెంకట్రావు, కె. అచ్యుతరెడ్డి, ఎం. హరిశ్చంద్రప్రసాద్, కాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీ వి. బి. రాజు. మరికొంతమంది సభ్యులను ఎన్నుకోడానికి ఉప సంఘానికి కార్యవర్గం అధికారం ఇచ్చింది.

ఖమ్మం మెట్టు మహాసభి ఆమోదించిన పద్ధతులలో సేవా సహకారసంఘాల ఏర్పాటుకో సంతయారైన ముపాయాదా పథకాన్ని సమావేశం పరిశీలించి, ఉపసంఘానికి పంపింది. ఈ పథకంలో సహకార సంఘాలకు సంబంధించిన, పరపతి, మార్కెటింగు, బహుళార్థ సాధక కృషి, శిక్షణ, ప్రచారం, మొదలైన విషయాలు న్నాయి.

జంటనగరాలలో నిరుద్యోగులకు లభింపజేయవలసిన సహాయాన్ని గూర్చి కార్యవర్గం చర్చించింది. ఈ సందర్భంలో ప్రదేశ్ కాంగ్రెసు సూచనల ప్రకారం రాష్ట్రప్రభుత్వం ఒక పథకాన్ని తయారుచేయించి, వీలైనంత తొందరలో దానిని అమలు చెయ్యాలని కోరిందో ప్రస్తుతం ఉన్న పరిశ్రమలలోగల ఉద్యోగావకాశాలను పరిశీలించి, ఒక నివేదికను తయారు చెయ్యాలని నిశ్చయించింది.

పంచాయతీ సమితుల స్థాయిలోను, జిల్లాపరిషత్తుల స్థాయిలోను కాంగ్రెసు సంఘాలను ఏర్పాటుచెయ్యాలని కార్యవర్గం తీర్మానించింది. వీటి ఏర్పాటుకు సంబంధించిన నిబంధనలను ఈనాడు జరుగనున్న సమావేశం పరిశీలిస్తుంది.

సమావేశం సమాప్తమయ్యేముందు, ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి, గతి కొన్నినూపాలుగా రాష్ట్రంలో సంభవించిన ముఖ్యసంఘటనలను సమీక్షించారు. కొత్తపేట ఉపఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థిని గెలిపించినందుకు ప్రజలను అభినందించారు.

ఒకస్త్రీ కారణంగా చోదితాస్త్రం పైలుడు

న్యూయార్క్, జూన్ 12 : కాలిఫోర్నియాలోని శాన్‌డియాగోలో ఉన్న ఒకటాక్సీకంపెనీ ఆఫీసునుండి తమకు చెందిన ట్రాన్స్‌మీటర్ నుండి ఒక పార్టీ వేలో ఒకస్త్రీ చేసిన ప్రసారం వల్ల అమెరికా వ్యోమాస్త్రం ప్రేలిపోయింది.

వ్యోమాస్త్రంలో ఏదయినా లోపం ఉన్నా, లేక ప్రమాదమేమైనా కలిగినా దానిని ఒక పార్టీ వేవ్‌లో పంపిన సంకేతంద్వారా ప్రేలిపేస్తారు. కాని ఈ శాస్త్రజ్ఞులు ఉపయోగించదలచిన పార్టీ వేవ్‌లోనే టాక్సీకంపెనీ కూడా తన సిబ్బందికి ప్రసారం చేస్తోంది. పొరిడాసునుండి వ్యోమాస్త్రాన్ని వదిలాక ఈ కంపెనీనుండి మాట్లాడిన స్త్రీ గొంతుకశృతి ఆ సంకేతానికి సరిగా సరిపోయింది. ఇందువల్ల వ్యోమాస్త్రం కాలిపోయింది.

సర్వవర్గాల స్వాతంత్ర్య రక్షణే స్వతంత్రపార్టీ లక్ష్యం

రంగా వివరణ: రాజ్యాంగం సవరణ పయత్నించే ఆలోచన

న్యూఢిల్లీ, జూన్ 15 : రాజ్యాంగం 31 వ అధికరణకు చేసిన సవరణను రద్దు చేసి, దానిస్థానే పూర్వ నిబంధనలను ఏర్పాటు చేయాలని నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ యన్. జి. రంగా తెలిపారు. ఈ అధికరణం ఆస్తి, ఉద్యోగ, వ్యాపార స్వేచ్ఛలకు, ఆస్తులను స్వాధీన పరచుకొన్నప్పుడు యిచ్చే పరిహారానికి సంబంధించినది.

రాజ్యాంగంలో మొదటపేర్కొన్న ప్రకారం పరిహారాల నిర్ణయాన్ని విచారించే అధికారం న్యాయస్థానాలకు ఉంది. కాని తరువాతి చేసిన సవరణ ప్రకారం కోర్టులకే అధికారాన్ని తీసివేశారు.

ఈ సవరణలను ఇదివరలో శ్రీ రంగా సమర్థించారు. భూమి కవుళ్లను రద్దు చేసే శాసనాన్ని కోర్టుల అధికారానికి అతీతం చేస్తూ, 1951 లో శ్రీ రాజగోపాలాచారి కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు 31 వ అధికరణకు ఒక సవరణను ప్రతిపాదించారు. వ్యవసాయ, వ్యవసాయేతర ఆస్తుల స్వాధీనానికి సంబంధించి కోర్టుల అధికారాన్ని తీసివేస్తూ 1955 లో మరో సవరణను ప్రతిపాదించారు. గైర్‌హాజరు భూస్వాములు ఆస్తులను మాత్రమే స్వాధీనం చేసికొంటూంటే ఈ భావంతో యీ సవరణలను బలపరచానని, కాని యిప్పుడు సాంతిసాగు చేసే భూఖామందులకు కూడా దీనిని అన్వయింప చేస్తున్నారనీ, ఇందువల్ల అసలు నిబంధనలను తాము కోరుకున్నామనీ శ్రీ రంగా తెలిపారు.

సాంఘిక న్యాయం చేకూర్చడంలో తమ పార్టీ కాంగ్రెసుకుగాని, మరే ఇతర రాజకీయపార్టీకిగాని తీసిపోదనీ, దీనిని హింసాత్మకంగాను, ప్రభుత్వ ఒత్తిడి పూర్వకంగాను కాక గాంధీజి సూచించిన ధార్మిక కర్తృత్వ మార్గాన్నే తాము ఆచరిస్తామనీ కూడా ఆయన చెప్పారు.

నాగపూర్ కాంగ్రెస్ తీర్మానం అనంతరం స్వతంత్రపార్టీ అవసరం కలిగిందంటూ శ్రీ రంగా ఇలా అన్నారు: "మన సంస్కృతి మనకు ఇచ్చిన సాంతివృత్తులకు సహకార వ్యవసాయం గొడ్డలి పెట్టు. కర్షకులు, దుకాణదారులు, వైశ్యులు, కళాకారులు మొదలైన అన్నివర్గాల స్వాతంత్ర్యానికి స్వతంత్రపార్టీ కృషి చేస్తుంది. ఇందువల్ల ఈ పార్టీకి స్వతంత్రపార్టీ అనేదానికన్నా తగిన పేరు లేదు. ఇప్పుడు పిరంతా భాంతి వ్యక్తులను అవలంబిస్తూ, ప్రణాళికాబద్ధమైన ఆర్థిక విధానం ఒత్తిడిని ఎదుర్కొంటూ వెడు ఆర్థిక సాంఘిక స్వేచ్ఛలను అనుభవిస్తున్నారు. వారి స్వాతంత్ర్యాన్ని కాపాడడమే మా ఆశయం. మనజాతీయ నాయకులలో వృద్ధుడు, ప్రియతముడు అయిన రాజాజీ నాయకత్వాన్ని భావించడం వారి అదృష్టం."

కాంగ్రెస్ కమ్యూనిస్టు ప్రజా సోషలిస్టు మొదలైన ప్రస్తుత రాజకీయ పక్షాల విధానాలన్నీ ఒకటేనని, అందువల్ల తమపార్టీని ప్రజలు గౌరవించగలరనీ అన్నారు.

పెద్ద పెద్ద నగరాలలోని స్వలాభిపరుల ప్రోత్సాహంవల్ల స్వతంత్రపార్టీని ఏర్పాటు చేశారన్న ఆరోపణను శ్రీ రంగా ఖండిస్తూ, కర్షకులు సాంతవృత్తులు నిర్వహించుకు సేవారి ఉత్సాహంవల్లనే యీ పార్టీని నెలకొల్పామన్నారు.

అఖిలభారత కర్షక సమాఖ్య అధ్యక్షుడు శ్రీ లాల్ సింగ్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. సేవా సహకార సంఘాల స్థాపకు స్వతంత్రపార్టీ వ్యతిరేకం కాదనీ యీ సంఘాలను సహకార సేద్యంలో కలిపే విధానాన్ని తాము ప్రతిఘటిస్తున్నామనీ వారు అన్నారు. ఆహారధాన్యాలకు సంబంధించిన ప్రభుత్వ వ్యాపారాన్ని తాము సమర్థిస్తున్నామనీ అయితే ఇది ప్రైవేటు వర్తకులతో పోటీగా జరగాలనీ, అప్పుడు ఎవరికీ శక్తి అధికారం ఉండవనీ అన్నారు. చిన్న చిన్న వ్యాపారాలను సైతం జాతీయం చేసి చిన్న గుమాస్తాదారులను చిన్న వ్యాపారస్థులను కాంగ్రెసుపంచన కూలీలు గామార్చి అవకాశం ఉన్నదని తమకు తోస్తోందని శ్రీ రంగా అన్నారు. ఇటువంటి జాతీయం చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు కనిపించడంలేదని ఒక విలేఖరి అన్నారు. సహకార సేద్యం ఏర్పాటు కృషిలో కాంగ్రెస్ సఫలమైతే ఇకముందు ఎప్పుడైనా చిల్లర వ్యాపారాన్ని కూడా జాతీయం చేయవచ్చునని తాము భావిస్తున్నామని శ్రీ రంగా సమాధానం ఇచ్చారు. ఇందుకు తార్కాణంగా వస్త్ర పరిశ్రమలో చేతిమగ్గాలకు ఒరులు మరమగ్గాలను పెట్టాలన్న కనుంగో సంఘం సిఫార్సును ప్రభుత్వం ఆమోదించిందనీ ఇందువల్ల వేలాది చేనేత కార్మికులు నిరుద్యోగులు కాగలరనీ ఆయన అన్నారు. అయితే యీ సిఫార్సును ప్రభుత్వం ఇంతవరకూ అమలుచేయలేదనీ, కాని త్వరలో అమలు చేయరనే హామీ ఏమిటనీ ఆయన ప్రశ్నించారు.

ప్రారంభంలో తమ పార్టీ సమిష్టి సేద్యాన్ని, భూముల గరిష్ట పరిమితి నిర్ణయాన్ని వ్యతిరేకిస్తుందనీ ప్రస్తుతం ఇతర సమస్యల నేమీ తీసికోదలచుకోలేదని రాజాజీ చెప్పారనీ శ్రీ లాల్ సింగ్ తెలిపారు.

ప్రణాళిక అమలు నిమిత్తం ప్రస్తుత ధనసేకరణ విధానంవల్ల సంఘంలో ఒక్కొక్కవర్గం దివాలా తీస్తుందనీ, ఆర్థికరంగం తారుమారై దేశ స్వాతంత్ర్యాన్ని కోల్పోవలసిన పరిస్థితి రావచ్చునని శ్రీ రంగా అన్నారు.

ఆగస్టు 1 న అహమ్మదాబాద్ లో పార్టీ సమావేశాన్ని శ్రీ రాజగోపాలాచారి ప్రారంభిస్తారనీ అప్పుడు పార్టీ ప్రణాళికపై నిర్ణయాలు జరుగుతాయనీ ఆయన తెలిపారు.

కాంగ్రెస్, కమ్యూనిస్టు, పి.ఎస్.పి. లపైరంగావిమర్శ

పాటియాలా, జూన్ 14 : దేశంలోని ప్రధాన రాజకీయపక్షాలు, అంటే కాంగ్రెసు, కమ్యూనిస్టు, ప్రజా సోషలిస్టు పక్షాలు, మూడూకూడా రైతు కమిందుల (సాంతిభూములో సేద్యం చేసుకొ సేవారు) యోగక్షేమాలకు వ్యతిరేకమైన విధానాలనే అనుసరిస్తున్నవని శ్రీ యన్. జి. రంగా నేడిక్కడ అన్నారు.

సంజాబు దేహాతీ (గ్రామీణ) జనతా పార్టీ ప్రతినిధిమండలి సమావేశంలో శ్రీ రంగా ప్రసంగించారు. పార్లమెంటులో కాంగ్రెసుసభ్యుడు జగ్జీదారీ ఉద్దామ్‌సింగ్ నాగోకి అధ్యక్షత వహించారు. సహకార సేద్యపద్ధతిని ప్రతిఘటించటానికి ఈ పార్టీ ఇటీవలనే ఏర్పడింది.

శ్రీ యన్. జి. రంగా కొత్తగా ఏర్పడిన స్వతంత్రపార్టీని గురించి చెబుతూ ఆ పార్టీ ఆ జనతాపార్టీ 'బిడ్డ'యేనని, ఆ 'బిడ్డ'ను అంతా జాగ్రత్తగా సాకి, పెంచి పోషించాలనీ అన్నారు. రైతు కామందులు తమ స్వాతంత్ర్యాన్ని నిలుపుకోగలగాలంటే స్వతంత్రపార్టీ నిబలపరుచుకోవాలన్నారు.

శ్రీ చక్రవర్తి రాజగోపాలాచారి ఈ సమావేశానికి ఒక సందేశం పంపారు. మొట్టమొదట అంగీకరించిన రాజ్యాంగంలోని నిబంధనలకు విరుద్ధంగా, రైతులకు సంబంధించిన విషయాలపై ప్రభుత్వ అదుపు, అజ్ఞాయిషీలకు అవకాశమిచ్చే విధానానికి రైతులు తలవొగ్గరాదని ఆయన ఆ సందేశంలో కోరారు.

అదిలో ఈ దేహాతీ జనతాపార్టీ తనకు రాజకీయాలతో ఎట్టి సంబంధమూ లేదని నిబంధనావళిలో ఉటంకించింది. శ్రీ రంగా సూచనపై, నేటి సమావేశంలో, ఆ అంశం నిబంధనావళినుంచి తొలగించబడింది.

ఎక్కువ సొగసైన...
ఒత్తుగావచ్చిన పొడుగైన అందమైన కేశములు!

కాల్గేట్ పెర్‌ఫ్యూమ్డ్ కాస్టర్ హెయిర్ ఆయిల్‌ను రోజూ తలకు రుద్ది రాసుకోండి. అలా చేస్తే, యౌవన కాంతితో దివ్యముగా తళతళ మెరుస్తున్న కేశములు ఒత్తుగా, పొడుగుగా మరియు అందముగా పెరుగుటను చూచుటకు మీరు ఆనందిస్తారు. అందరిప్రశంసలను పొందే టట్టుగా మీ కేశ సౌందర్యానికి వన్నె తెస్తుంది.

ఉల్లాసము కలిగించే సువాసన—
ఇది మీ కుటుంబమునకు నచ్చుతుంది!

COLGATE Perfumed Castor HAIR OIL

కాల్గేట్ పెర్‌ఫ్యూమ్డ్ కాస్టర్ హెయిర్ ఆయిల్

ఎకానమీ సైజు సీసాను కొని మీ డబ్బు ఆదా చేసుకోండి!

CCH01013

టెండరు నోటీసు

I. తూర్పుగోదావరి జిల్లా అ. అన్నవరంలో యస్-బి-బి-యస్ దేవస్థానంలో చేయవలసిన పనులు.

II.

	పనిపేరు	పని మొత్తం	డిపాజిట్టు
1.	పంపానది తీరమున ఉన్నపది గదుల సత్రం పై అంతస్తు వేయుట.	రు 34,000	రు 1700
2	దేవస్థానం కొండ దిగువను మెట్లకు ఎదురుగా వాహనములకు ఆఫీసు వగైరాలకు క్రింది అంతస్తు కట్టుట.	రు 5,000	రు 250
3	దేవస్థానం కొండకు దక్షిణముగా జి-ఎస్-టి రోడ్డుకు ప్రక్కగా 3 సత్రములను కట్టుట.	రు 6,000	రు 300
4	పై స్థలమునే యింకొక 3 సత్రములను కట్టుట.	రు 6,000	రు 300
5	దేవస్థానం కొండమీదనున్న మండపము మీద డాబా వేయుటకు	రు 2,000	రు 100
6	దేవస్థానం కొండమీద శ్రీ సత్యనారాయణ స్వామివారి దేవాలయము చుట్టూ ప్లైవుగా గ్రిల్సుకట్టుట.	రు 2,000	రు 100
7	దేవస్థానం కొండమీద కొరులు ఆగుటకు పార్కు తయారుచేసి మెట్లుకట్టుట.	రు 6,000	రు 300

III. దేవస్థానం కొండపై దేవస్థానం మేనేజరుగారి ఆఫీసులో 25-6-59 తేది వరకు 8 గంటలనుండి టెండరు ఫారములు పనులకు సంబంధించిన వివరములు యివ్వబడును.

IV. 1. టెండరు డాక్యుమెంట్ల ఖరీదు రు 2-0-0
2. టెండరు డాక్యుమెంట్లు కోరుటకు రు 1-0-0
3. టెండరు ఫారములు టపాలో కావలసినవారు పైగా రు 1-0-0 స్టాంపులు కవరులో పంపవలెను.

V. సీల్డు టెండర్లు 26-6-59 తేది 11 గంటల వరకు, లేదా అంతకు లోపుగా తీసుకోనబడును.

VI. 26-6-1959 తేది సాయంత్రం 4 గంటలకు టెండర్లు దరఖాస్తుదారుల సమక్షమున తెరువబడును.

VII. డిపాజిట్టులేని టెండర్లు అంగీకరింపబడవు.

VIII. రిజిస్టర్డు కంట్రాక్టరుల టెండరులను మాత్రము అంగీకరింపబడును.

IX. ఏ టెండరు అయినా అంగీకరించుటగాని, నిరాకరించుటగాని లేక కారణము తెలుపకనే అన్ని టెండర్లు నిరాకరించుటకు గాని దేవస్థానం మేనేజరు గార్కి సర్వాధికారములకలవు.

X. టెండర్లు ఆంధ్రప్రదేశ్ H. R. & C. E. కమీషనరుగారి ఉత్తరవులకు లోబడి అంగీకరింపబడును.

అ. అన్నవరం
11-6-59

(సం) K. కృష్ణారావు.
మేనేజరు

లిల్లీస్
మిక్కిలి రుచిగల
బిస్కెట్లు
జామ్ - జూలో - ఛార్మ్‌మాల్టో - నాన్‌టా -
బోస్టన్ క్రీమ్ - ఫ్రూట్ క్రీమ్ & బార్లీ
కాకిరము చుట్టిన, చుట్టని మిఠాయిలు
ఇవన్నీ యెంతో మంచివి

ఆంధ్ర ప్రదేశ్ సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
మెసర్సు: ట్రేడ్ ప్రమోటింగ్ కార్పొరేషన్, పి.టి. అకింగ్‌హాంపేట, విజయవాడ.

అనాసిన్
తలనొప్పులు, జలుబులు, జ్వరం,
వొళ్లు నొప్పుల నుండి
శీఘ్ర విముక్తిని గలిగించును
ఎందుచేతననగా దానిలో
నాలుగు మందులున్నవి

WILL NOT UPSET THE STOMACH
ANACIN TABLETS

Registered User : GEOFFREY MANNERS & CO. PRIVATE LTD.

NOVAK Hi-Fi

ప్రఖ్యాత బెల్జియం రేడియో



మోడల్ 684 T. Hi-Fi Rs. 1050/-
6 వాల్వులు * హెచ్చు, తగ్గు శబ్దములకు వేరువేరు కంట్రోలు * పియానో మెట్లు * రెండు స్పీకర్లు * సున్నితమైన తీగసురుతులు * అందమైన విసేర్ కాబినెట్.

డిస్ట్రిబ్యూటర్లు:
ఓబుల్ రెడ్డి (మద్రాసు) ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు.

డిస్ట్రిక్టు డీలర్లు: గుంటూరు: పి. ఓబుల్ రెడ్డి & కంపెనీ హైదరాబాద్: హింద్ ఎలెక్ట్రానిక్స్. రాజమండ్రి: శ్రీరామ్ కాంట్రాక్టర్. వైజాగ్: వైజాగ్ యూనివర్సల్ స్టోర్సు విజయవాడ: ఆంధ్రా ఎలెక్ట్రికల్ హౌస్.
సబ్ డీలర్లు: ఏలూరు: కిసాన్ ఇంజనీరింగు కంపెనీ. గుంటూరు: శ్రీ రాధాకృష్ణ ఎలెక్ట్రికల్ స్టోర్సు. మచిలీపట్నం: వాడ్రేవు & కంపెనీ తణుకు: రేడియో సేల్సు & సర్వీస్.

TELERAD PRIVATE LTD., BOMBAY-10.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్సుశాఖ
నెల్లూరు

పని పేరు: తిరుపతిలో పాలిటెక్నిక్‌ను భోజనశాల, వంటశాలతో కలిపి హాస్టలు, బిల్డింగ్సు కట్టుట.
సూపరింటెండింగ్ ఇంజనీరుగారి ఆఫీసులో 6-7-49 న పైపనికి యల్. యస్. ఫారములో సీల్డు టెండర్లు తీసుకొనబడును.
టెండరు డాక్యుమెంట్ల ఖరీదు రు 10.20 న. పై.
టెండరు డాక్యుమెంట్లు కొరుటకు ఆఖరు తేది 25-6-59
టెండరు ధరావతురూపము రు 7,800/-
(సం) మీర్ బహదుద్దీన్ అహమద్ ఖాన్
సూపరింటెండింగ్ ఇంజనీరు.
నెల్లూరు సర్కిల్ నెల్లూరు.

Published for Nage... Estates Private... Editor ... Prasad. Phone: ... 1747, Hyderabad 3.

క్రీడారంగం

నార్తాంప్టన్ క్రికెట్ పోటీలో భారతజట్టు ఆధిక్యత

6 వికెట్లకు 428 తో మొదటి ఇన్నింగ్స్ పూర్తి: ఉమ్రిగర్ 202 నాట్‌ఔట్

నార్తాంప్టన్, జూన్ 15: నార్తాంప్టన్‌జట్టుకు, భారతజట్టుకు జరుగుతున్న క్రికెట్ పోటీలో భారతజట్టు మొదటి ఇన్నింగ్సులో ఆరు వికెట్లకు 428 పరుగులు చేసి డిక్లేర్ చేశారు. ఉమ్రిగర్ 202 పరుగులు చేసి అవుటు కాలేదు. ప్రస్తుతం ఇంగ్లండుపర్యటనలో ప్రథమశ్రేణిపోటీలలో ఈయన ఇప్పటికి 1000 పరుగులు పూర్తిచేశాడు.

ఇంతకుముందు మొదటిరోజు ఆటలో నార్తాంప్టన్‌జట్టు 211 పరుగులు చేసింది. నేటి ఆట తరువాత రెండవఇన్నింగ్సు ప్రారంభించి, యీజట్టు 42 పరుగులు సాధించింది. వీరిలో డెన్నిస్ బ్రూక్సు, పీటర్ ఆర్నాల్డ్‌లు నాట్ చేశారు.

భారతజట్టులో కొలీ ఉమ్రిగర్ చాలా బాగా ఆడాడు. ఈయన 202 పరుగులు చేశాడు. ఔటుకాలేదు. ఇంకా యీయన చేసిన మూడవ డబుల్ సెంచరీ అంతేగాక యీపర్యటనలో యీయన వెయ్యిపరుగులు చేయటంకూడా దీనితో పూర్తిఅయింది.

ఈ ఆటలో మంజ్రేకర్ (55) రాయ్ (53) ఘోర్‌పడే (37)లుకూడా బాగా బాట్ చేశారు.

జయసింహ 22 పరుగులు చేశాడు. ఔటుకాలేదు.

స్కోరు వివరాలు: నార్తాంప్టన్ షైర్ - మొదటి ఇన్నింగ్సు: 211. (వైట్ ఫుట్ 64, గుప్తే 54 పరుగులకు 4 వికెట్లు.)

భారతదేశం- మొదటి ఇన్నింగ్సు: 6 వికెట్లకు 428.

కంట్రాక్టర్	2
ఆప్టే	27
ఉమ్రిగర్ (నాట్ అవుట్)	202
మంజ్రేకర్	55
రాయ్	53
ఘోర్‌పడే	37
కృపాల్ సింగ్	17
జయసింహ	22
ఎక్స్‌ట్రాలు	15
మొత్తం 6 వికెట్లకు	428

బౌలింగు వివరాలు: టైసన్: 28-8-49-1; ఆర్ మెండ 5: 30-6-71-1; మానింగ్: 32-8-75-1; రెబ: 30-0-115-1; స్కాట్: 18-5-68-2; లైట్ ఫుట్: 5-0-22-0; వాట్స్: 2-0-13-0;

నార్తాంప్టన్ షైర్ - రెండవ ఇన్నింగ్సు:-

బ్రూక్స్ (నాటవుట్)	20
ఆర్నాల్డ్ (నాటవుట్)	22
ఎక్స్‌ట్రాలు	0
మొత్తం	42

బౌలింగ్ వివరాలు: సుబేంద్రనాథ్ 5-3-5-0; జయసింహ: 4-1-11-0; గుప్తే: 5-0-18-0; కృపాల్ సింగ్: 4-1-8-0;

ఈ ఆటలో యిది రెండవ రోజు. రేపు కూడా సాగుతుంది. మొదటి ఇన్నింగ్సు లేడాను గట్టుచేసుకోవాలంటే నార్తాంప్టన్‌జట్టు యింకా 175 పరుగులు చేయవలసి ఉంది. ఈ ఆటలో భారతజట్టు గెలవవచ్చునని క్రికెట్ పరిశీలకులు భావిస్తున్నారు.

డేవిస్ పోటీలనుంచి నరేశ్ కుమార్ ఉపసంహరణ

లండన్, జూన్ 15: భారత టెన్నిస్ ఆటగాడు నరేశ్ కుమార్ వింబుల్‌డన్‌లో యీ సంవత్సరం పాల్గొనటం లేదు. ఇంటికి తిరిగి వచ్చేస్తున్నాడు. తండ్రికి చాలా జబ్బుగా ఉన్నందువల్ల యీయన ఆట విరమించుకొనవలసి వచ్చింది.

జి. దీక్షితులకు సన్మానం

శ్రీ గంధి ఆంజనేయులు మెమోరియల్ టూర్నమెంటు

పిఠాపురం, జూన్ 10: పిఠాపురం యంగ్ మెన్స్ క్లబ్ జూన్ 5 నుంచి 9 వ తేదీవరకు శ్రీ గంధి ఆంజనేయులు మెమోరియల్ టూర్నమెంట్లు నిర్వహించినది. జిల్లాలోనూ జరిగిన చతురంగం పోటీలలో సుమారు 25 మంది ప్రముఖ ఆటగాళ్ళు పాల్గొన్నారు. రాష్ట్రస్థాయిలో జరిగిన బాల్ బాడ్మింటన్ పోటీలలో 20 జట్లు పాల్గొన్నవి.

చతురంగం పోటీలలో జి. సుబ్రహ్మణ్యం (పిఠాపురం) ప్రథమస్థానాన్ని, బోస్యుల అన్నయ్య (పేట్ల పాలెం) ద్వితీయస్థానాన్ని ఆక్రమించారు. వి. వెంగయ్య రావుకు ప్రత్యేక బహుమతి లభించినది.

బాడ్మింటన్ పైనల్ లో పిఠాపురం టౌన్ హాల్ జట్టు గెలుపొందినది. ఈ జట్టులో వి. పట్టాభి రామారావు, వి. సూర్యనారాయణ, వి. రామన్నరావు, ఆర్. శేషారావు, సి. హెచ్. వి. సూర్యారావు ఉన్నారు. రన్నర్స్ అప్-(ఎమ్. వి. కృష్ణారావు, సి. రామకృష్ణారావు, బి. సుబ్బారావు, వి. శంకరరావు, వి. వెంకటేశ్వరరావు.)

ఆఖరిరోజు సాయంకాలం బహుమతి ప్రదాన సందర్భంలో ప్రభుత్వ ఆర్. ఆర్. బి. హెచ్. ఆర్. హైస్కూలులో బహిరంగసభ ఏర్పాటు చేశారు. ఈ సభలో సుప్రసిద్ధ చతురంగం ఆటగాడు గొల్లకోట దీక్షితులను సన్మానించారు. పథకు హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఆర్. వి. సీతారామస్వామి అధ్యక్షత వహించారు. సభా ప్రారంభానికి ముందు కిర్లంపూడి షుగర్ మిల్స్ మానేజరు శ్రీ మధుసూదన్ పతాకోత్సవం చేశారు.

టూర్నమెంట్సు కార్యదర్శి శ్రీ పి. హెచ్. వి. రమణారావు, టూర్నమెంట్సు గౌరవ నిర్వాహకుడు శ్రీ బి. లిల్లీ ప్రసాదరావు, యంగ్ మెన్స్ క్లబ్ కార్యదర్శి శ్రీ పి. ఎస్. బాబు (శ్రీ మురళీకృష్ణారావు తాంబూలము ఫలాలు శాలువ కొనుకగా సమర్పించి దీక్షితులును సత్కరించారు.

పిఠాపురం ప్రాముఖ్యం వివరిస్తూ దీక్షితుల జన్మస్థలమైన పిఠాపురంలో ఆయనకు సన్మానం జరగడం ముదావహమని శ్రీ వెలమకన్ని శ్రీరామమూర్తి చెప్పారు.

సన్మానానికి కృతజ్ఞత తెలియపరచుతూ దీక్షితులు ఇలా చెప్పారు: "చతురంగం ఆటలోని సంకేతాలు అధికార దృష్టిని కాక ఆలోచనా శక్తిని, సమస్యా పరిశీలనా దృష్టిని, భావుకతను పెంపొందించేవి. అలాంటివి కొనిని విద్యార్థులలో పెంపొందించడానికి ఉన్నతి పాఠశాలలలో చతురంగం క్లబ్బులు ఏర్పాటు చేస్తున్నారు. పిఠాపురంలో కూడా ఈలాంటి క్లబ్ ఏర్పాటు చేయమని కోరుతున్నాను."

బాడ్మింటన్ పోటీలలో గెలుపొందినవారికి పిఠాపురం శ్రీ వెంకటేశ్వర టాకీస్ అధిపతి శ్రీ నడిపల్లి వెంకటేశ్వర్లు, చతురంగం పోటీలలో గెలుపొందినవారికి దీక్షితులు బహుమతులు పంచిపెట్టారు. శ్రీ వి. రాములు వందన సమర్పణ చేశారు.



భారత పారిశ్రామిక పరపతి పెట్టుబడి సంస్థకు, భారత పారిశ్రామిక ఆర్థిక సంస్థకు అమెరికా 20 కోట్ల రూపాయలు సమకూరుచేసిన సందర్భంలో ఈ ఉభయ ఒప్పందాలమధ్య రెండు ఒప్పందాలపై మే 21 న నేడిని ఢిల్లీలో సంతకాలు జరిగినవి. భారత ప్రభుత్వ ఆర్థికశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎస్. సి. సేనగుప్తా, అమెరికా సాంకేతిక సహకార సంస్థ డైరెక్టరు శ్రీ హోవర్డ్ హూప్టన్ సంతకాలు చేస్తున్నారు.

సహకార సేద్యం

పండిత పంథా అభివృద్ధి యాలు

పూనా, జూన్ 12: ప్రస్తుతం మన దేశంలో సహకార సేద్యం అవసరం సాధ్యమని తమకు అనిపించటంలేదని పండిత హృదయనాథ కుంజ్రూ నేడిక్కడ అన్నారు.

సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటి 54 వ వార్షికం సందర్భంలో ప్రసంగిస్తూ శ్రీ కుంజ్రూ ఈ విషయమై ఇంకా ఇట్లా అన్నారు: ప్రధానమంత్రి దేశమంతటా సహకార సేద్యం ప్రవేశపెట్టాలని చాలా పట్టుదలగా వున్నారు. కాని కాంగ్రెస్ వారిలోనే ఈ విషయమై తీవ్ర అభిప్రాయ భేదాలు వున్నాయి. ఈ పద్ధతి మంచిదని చెప్పేవాడు కూడా ప్రధాని మంత్రి అభిప్రాయాలతో పూర్తిగా ఏకీభవించటం లేదు. పదిమందిలో మాట్లాడేటప్పుడు మాత్రం వారు ప్రధాన మంత్రిని సమర్థిస్తారు. విడిగా వెళ్ళి కలుసుకొంటే ప్రస్తుతం యీ పద్ధతి వల్ల లాభం వుంటుందా అన్నదానికంటే హాస్పదమేనని వారు కూడా అంటారు.

స్వచ్ఛందంగా వుండే సహకార సేద్య పద్ధతివల్ల అవాంఛనీయ పరిస్థితి ఏర్పడుతుందని నా అభిప్రాయం. ప్రభుత్వ ఉద్యోగులు విధి నిర్వహణలో ప్రభుత్వంనుంచి ప్రశంసలు పొందేందుకు రైతులపై ఒత్తిడిచేసి, ఈ 'స్వచ్ఛంద' సంఘాలలో చేర్పించుతారు.

సహకారసేద్యం జయప్రదం కావాలంటే రైతులకు పరపతి చిరవిగా పుట్టేటట్లు చేయాలి. పంటకు న్యాయమైన ధర దొరుకుతుందనే హామీ కూడా రైతుకు వుండాలి. తగిన విక్రయ సదుపాయాలు కలిగించవలసి వుంటుంది. ఇవేమీ లేకపోతే సహకారసేద్యం జయప్రదం కాదు.

'రోగనిదాన, నివారణా ప్రక్రియను సులభంచేయాలి

భారతీయ వైద్యులకు రాష్ట్రపతి సూచన

బెంగుళూరు, జూన్ 15: వైద్యవిధానంలో వచ్చే నూతన పద్ధతుల ప్రయోజనం మనదేశ ప్రజలు కూడా పొందటానికి వీలుగా రోగనిదాన, నివారణ ప్రక్రియను సులభం చేయవలసిందిని భారతీయ వైద్యులకు రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ఒకసూచన చేశారు. రాష్ట్రపతి ఈరోజు ఉదయం బెంగుళూరు మెడికల్ కాలేజిలో లైబ్రరీ హాలు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆ సందర్భంలో నే మాట్లాడుతూ ఆయన ఇంకా ఇట్లా అన్నారు: "ఈ పని అంతి తేలిక కాదని నాకు తెలుసు. కాని అసలు శ్రద్ధవహించే ఎప్పటికైనా ఎదైనా చేయగలుగుతారు. లేకపోతే ఏమీవుండదు. కనుక నే మీరీవిషయమై పరిశోధనచేసి, ఫలితం సాధించాలి.

"పూర్వం యోగ్యతగల వైద్యుడు నాడిచూసి, రోగనిదానంచేసి మందు ఇచ్చేవాడు. ఆ విధంగా అనేకమంది వ్యాధులను నయంచేసేవాడు.

ఇప్పుడు ఒక్కరి వ్యాధిని పరిశీలించి, ఔషధం నిర్ణయించి నయం చేయటానికి ఎంతోమంది నిపుణులు, ఎన్నో రసాయనశాలలు, ఎన్నో పరీక్షలు కావలసివస్తోంది. భాగ్యవంతమైన దేశాలలో ఇటువంటివన్నీ వుంటే వుండవచ్చు. మనది పేదదేశం. ఇక్కడ ప్రజలలో ఎక్కువమంది ఇవన్నీ చేయించుకోలేరు. కనుక వైద్యులు ఈ బాదరబందీని సాధ్యమైనంతవరకూ తగ్గించటానికి ప్రయత్నించాలి. వైద్యాన్ని సేవాభావంతో చేయాలి.

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మన దేశంలో ప్రజలు ప్రతిదానికీ ప్రభుత్వం మీద ఆధారపడే ధోరణి హెచ్చుగా కనిపిస్తోంది. వారిలో చొరవచచ్చిపోతోంది. ఇది అప్పుడప్పుడు చాలా ఆందోళన కలిగిస్తోంది. నా చిన్నతనంలో గ్రామాలలో ప్రాథమిక పాఠశాలలు వుండేవికావు. గ్రామస్థులే ఒక ఉపాధ్యాయుణ్ని ఏర్పాటు చేసుకొనేవారు. వున్నవాళ్ళు ఆకలి పోషణ భారం వహించేవాళ్ళు. లేనివాళ్ళుకూడా ప్రయోజనం పొందేవాళ్ళు. కాని ఇప్పుడు ప్రాథమిక పాఠశాలలోనుంచి కూడా ప్రజలు ప్రభుత్వంవద్దకో జిల్లా బోర్డువద్దకో పరుగెత్తుతున్నారు. వైద్యం సమయంలోనూ పూర్వానికీ ఇప్పటికీ ఈ తేడా కనిపిస్తోంది.

ఇది మనలో అభివృద్ధికి తార్కాణం కాదని నా అభిప్రాయం. అలసతత్వ ఇది తార్కాణం. ప్రభుత్వంకూడా ఈ రోజులలో లేనిపోని బాధ్యతలన్నీ మీద వేసుకొంటున్నది. భవిష్యత్తు దృష్ట్యా ఇది మంచిదని నేను అనుకోను. ప్రజలవారి కాళ్ళమీద వారు నిలబడటం ఎక్కువ కావాలని నావుద్దేశం. ప్రజాస్వామ్యంఅంటే ప్రతివ్యక్తీ స్వతంత్రుడుగావుండటంఇష్టమొచ్చినట్లు అనేసుకోకూడదు స్వాతంత్ర్యం. ఎవరి వ్యవహారాలు వారు చూసుకొనటమే నిజమైన స్వాతంత్ర్యం. అటువంటి స్వాతంత్ర్యమే మనజాతికి గొప్పతనం తెస్తుంది.

కాంటోన్మెంటు స్టేషన్‌లో ఘనమైన స్వాగతం

బెంగుళూరు, జూన్ 14: రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్, శ్రీలంక వెడుతూ, ఈ రాత్రి ఇక్కడికి విజయం చేశారు.

కాంటోన్మెంటు స్టేషన్లో గవర్నరు శ్రీ మంగళదాస్ పక్వాసా, ముఖ్యమంత్రి శ్రీ బి. డి. జట్టి, మేయరు శ్రీ నారాయణశెట్టి ప్రభృతులు రాష్ట్రపతికి ఘనమైనస్వాగతం ఇచ్చారు. తిరువరి ముఖ్యమంత్రి అధికార, అనధికార ప్రముఖులను రాష్ట్రపతికి పరిచయం చేశారు.

ఇంజనీరింగు చదువులు

యస్. యస్. యల్ సి. లేక మెట్రిక్యులేషను ప్యాసయిన తెప్పిన స్త్రీ పురుష విద్యార్థులకు, సివిల్, ఎలక్ట్రికల్ & మెకానికల్ ఇంజనీరింగు, (కొన్ని ఫుల్ టైం వర్క్సు మొటు లోయరు, హాల్ బ్యూరు గేడ్ టెక్నికల్ పరీక్షలకు కరెస్పాండెన్సు పద్ధతిలో పిలిచి & గిల్డ్సు పరీక్షలకు శిక్షణ ఇవ్వబడును. పాయి మనియార్డరు పంపి ప్రాస్పెక్టస్ ఉచితమనా ఫారములు తెప్పించుకోవచ్చును. కోర్సులు ప్రారంభము. 27-6-59.

ది మార్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్

గాంధీనగరము నా గేశ్వరరావుపేట, విజయవాడ.2.

అమిత ఆకర్షణ కోసం...

హిమాలయా బుకే సౌందర్య సాధనలు
చల్లని, పరిమళమైన హిమాలయా బుకే స్నో మీ చర్మమును మృదువుగాను, నునుపుగాను వుంచును.
పట్టువంటి మృదువైన హిమాలయా బుకే టాయిలెట్ పౌడర్ మీ చర్మముయొక్క సహజ సౌందర్యమును హెచ్చించును.

హిమాలయా బుకే స్నో మరియు టాయిలెట్ పౌడర్

లండన్ యందరి ఇరానిమిక్ కో., తరఫున
హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ వారికి భారతదేశంలో తయారుచేయబడినది.
HBS. 15-X32 TL

మీరు విన్నారా..?





ఆ రోడ్డు ప్రక్కగా వున్న ఆ పెద్ద క్రొత్త ఫ్యాక్టరీలో "ఆల్కాథీన్" అనే క్రొత్తరకపు ప్లాస్టిక్ తయారవుతున్నదట!

అది అర్థగా క్రొత్త ప్లాస్టిక్‌కాదు సరికదా, మీ యిండ్లో దావాతోచేసిన వస్తువులేమైనా ఉండిఉండవచ్చు. అంటే, ఆ పోలిథీన్ బొక్కెనలు, ఎటువడితే అటు మడవటానికి వీలైన నీళ్ల సీసాలూను.

ఓ, వాటిని నే వెడుగుదును. ఇంట్లో చాలా ఉపయోగపడతవి గూడాను. వగలని వస్తువుడుంటే, వాటివల్ల డబ్బు ఆదా అవుతుంది, ఏమంటారు?

అవును. అదేకాకుండా, దేశానికి ఎంతో విదేశీయ మారకపు ద్రవ్యాన్ని ఆ ఫ్యాక్టరీ ఆదాచేస్తుంది గూడాను. అందువల్ల ఐ.సి.ఐ. వారికి దన్యవాదాలివ్వాలి.

ఏమిటి? ఆ దిగుమతిచేసే సంస్థా?

అదేమిటండి, అంత తేలిగ్గా అన్నాడు? పీల్లతరబడి వారి సహాయక కంపెనీయగు ది ఆల్కాలీ అండ్ కెమికల్ కార్పొరేషను ఆఫ్ ఇండియా వారు కెమికల్సు చేస్తున్నారు. తెలుసా! ఇప్పుడు వారు పోలిథీన్‌ను దిగుమతిచేయడం మానేసి ఇక్కడే తయారుచేస్తున్నారు.

ఓహో, బాగుంది... ఆ క్రొత్త కర్మాగారమును బట్టి చూస్తే చాలా ఖర్చుయినట్టుందే!

చాలా ఏమిటి! సుమారు 6 కోట్ల రూపాయలు. ప్లాస్టిక్స్ చేయటంలో ఎంతైనా ఖర్చు అవుతుంది. గొప్ప నిపుణత గూడా కావాలి ఐ.సి.ఐ. వారి రేలు రేటరీలోను, యితర దేశాలలోని ఫ్యాక్టరీలలోను పీల్లతరబడి గడించిన అనుభవాన్ని సూచిస్తుంది ఈ యంత్రాలయము.

అయితే, చాలాకాలం నుంచి దాన్ని చేస్తున్నారన్నమాట?

అవును. 1933 లో ఒక ఐ.సి.ఐ. లేబరేటరీయందు పోలిథీన్ కనుగొనబడ్డది. కాబట్టే, దీన్నిగురించి పీరికంటె ఎక్కువ యింకెవరికీ తెలియదు. మన స్వంత ప్లాస్టిక్స్ పరిశ్రమను ఇక్కడ స్థాపించడంలో ఐ.సి.ఐ. వారు మనకు సహాయం చేయటం చాలా మంచిసంగతి అని నా ఉద్దేశ్యము.

ICI

ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్



ICG 833